DATE: 20-01-2022

prajamantalu, Jagitial

గురువారం

20 జనవరి, 2022



# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 2

సంచిక(Issue) : 271

పేజీలు - 10

వెల: రూ 5/-



ఎన్నికల ప్రధాన అధికారి శశాంక్ గోయల్ బదిలీ
కేంద్ర సర్వీసులకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు

2లో



మేడారం జాతరపై మంత్రి సత్యవతి సమీక్ష
కరోనా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు

2లో

Published From Jagitiyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## దేశంలో కరోనా విలయతాండవం

- 24 గంటల్లో భారీగా పెరిగిన కేసులు
- దేశవ్యాప్తంగా నిన్న 2,82,970 కేసులు నమోదు
- 441 మంది మరణించినట్లు ఆరోగ్యశాఖ వెల్లడి
- యూపీలో బ్లాక్‌ఫంగస్ కేసు నమోదు
- అంతర్జాతీయ విమాన సర్వీసులపై నిషేధం
- ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తూ ఆదేశాలు



**న్యూఢిల్లీ,జనవరి19:** దేశంలో కరోనా మహమ్మారి వ్యాప్తి రోజురోజుకూ పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా రోజువారి కేసుల సంఖ్య భారీగా నమోదవుతోంది. రోజూవారీ కేసుల సంఖ్య రెండు లక్షల మార్క్ దాటి రోజురోజుకూ రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. మరోవైపు మళ్లీ బ్లాక్ ఫంగస్ కేసు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఇదే సందర్భంలో కరోనా టెస్టుల సంఖ్యను పెంచాలని తాజాగా కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా

– మిగతా 2లో

## 50శాతం వ్యాక్సిన్ తీసుకున్న టీనేజర్స్

### యువత ముందుకు రావడం అభినందనీయం

### ట్విట్టర్ వేదికగా యూత్‌ను ప్రశంసించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి19:** దేశంలో కరోనా థర్డ్ వేవ్ విజృంభిస్తోంది. రోజురోజుకూ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో దేశంలో కరోనా కట్టడికి వ్యాక్సినేషన్ పక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. దీంతోపాటు 15 నుంచి 18 ఏళ్ల పిల్లలకు కూడా వ్యాక్సిన్ అందిస్తున్నారు. అయితే.. ఈ వయస్సు వారికి

– మిగతా 2లో

## మార్చి నాటికి కరోనా కథ కంచికి

### మాస్కులు ధరించి జాగ్రత్తగా ఉండాల్సిందే

### ఐసీఎంఆర్ ఎపిడెమాలజిస్ట్ చీఫ్ సమీరన్ పాండా



**న్యూఢిల్లీ,జనవరి19:** అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది మార్చి 11 నాటికి కరోనా కథ ముగిసిపోతుందని ఐసీఎంఆర్ ఎపిడెమాలజిస్ట్ చీఫ్ డా.సమీరన్ పాండా వెల్లడించారు. ప్రస్తుతం

– మిగతా 2లో

## టీకా ప్రభావం 6నెలలే



**హైదరాబాద్,జనవరి19:** ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ చేత హైదరాబాద్‌లో కోవిడ్ వ్యాక్సిన్‌లు పొందిన 1,636 మంది ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలపై ఒక

– మిగతా 2లో

# తెలంగాణలో కరోనా విజృంభణ

పెరుగుతున్న కరోనా కేసులు

తెలంగాణలో కొత్తగా 3,557 కరోనా కేసులు

### 20లక్షల మందికి పైగా కరోనా లక్షణాలు

### ఫీవర్ సర్వేలో బయటపడ్డ వివరాలు

### నేడు కొవిడ్ నియంత్రణ చర్యలపై మంత్రుల సమీక్ష



**హైదరాబాద్,జనవరి19:** తెలంగాణ కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. రోజురోజుకు పాజిటివ్ కేసులు గణనీయంగా పెరిగిపోతున్నాయి. గడిచిన 24 గంటల్లో కొత్తగా 3,557 మంది పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. ముగ్గురు మృతి చెందారు. 1,773 మంది కరోనా నుంచి కోలుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అత్యధికంగా 1474 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 24,453 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. బుధవారం రోజు 1,11,178 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.తెలంగాణలో కరోనా విజృంభణ కొనసాగుతోంది. వరుసగా ప్రభుత్వ కార్యాలయాల్లో కరోనా కేసులు నమోదవుతున్నాయి. పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వాసుపత్రులు, మున్సిపల్

– మిగతా 2లో

### యూపీలో అఖిలేశ్‌కు బీజేపీ

## రివర్స్ కౌంటర్

కమలదళంలోకి ములాయం చిన్న కోడలు అపర్ణాయాదవ్

యూపీ బీజేపీ నేతల సమక్షంలో పార్టీలో చేరిన అపర్ణ

5లో



## ప్రజానాడి




## డీఏ పెంపు ఉత్తర్వులు జారీ

### జూలై 1 నుంచి పెరిగిన డీఏ వర్తింపు

హైదరాబాద్,జనవరి19: ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగుల డీఏ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగుల డీఏ సుమారుగా 10.01 శాతం పెరగనుండగా.. 2021 జూలై 1 నుంచి పెరిగిన డీఏ వర్తంచనుంది. ఈ నెల వేతనంతో కలిపి పెరిగిన డీఏ అకౌంట్ లో జమ కానుంది. 2021 జూలై నుంచి బకాయిలను జీపీఎఫ్ లో ప్రభుత్వం జమ చేయనుంది. ఇటీవల కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న డీఏ చెల్లింపుకు కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. సీఎం కేసీఆర్

– మిగతా 2లో

## 317 జీవోను సవరించండి

### సీఎస్ సోమేశ్ కుమార్‌ను కలిసిన టీఎన్జీవో నేతలు

### సీఎం దృష్టికి తీసుకెళ్తానన్న సీఎస్ సోమేశ్ కుమార్



**హైదరాబాద్,జనవరి19:** తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌ను టీఎన్జీవో నేతలు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల జోనల్ విభజనలో పరస్పర బదిలీలకు, భార్యాభర్తల కేసులకు అవకాశం ఇచ్చి బదిలీలు చేపట్టాలని

– మిగతా 5లో

### ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన

## కవిత



**హైదరాబాద్,జనవరి19:** నిజామాబాద్, కామారెడ్డి స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం ఉదయం శాసన మండలి చైర్మన్ చాంబర్‌లో ప్రొటెం చైర్మన్ అమినుల్ హసన్ జాఫ్రీ.. కవిత చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మండలి రూల్స్ బుక్స్, ఐడి కార్డు అందించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

– మిగతా 5లో

## పోడు పట్టాలు.. 12శాతం రిజర్వేషన్లు

- హామీని విస్మరించిన సీఎం కేసీఆర్
- ఎన్నికలుంటేనే కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకు వస్తారు
- బీజేపీ ఎస్టీమోర్చా సమావేశంలో మండిపడ్డ బండి



**హైదరాబాద్,జనవరి19:** పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పిన సీఎం కెసిఆర్ హామీని విస్మరించరడమే గాకుండా.. గిరిజనులను మోసం చేశారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పోడ సమస్యలపై ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఆదివాసీలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. అలాగే వారికి 12శాతం రిజర్వేషన్లు ఇస్తానని

– మిగతా 5లో

## పెద్ద ఎత్తున కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో వ్యతిరేకత
- పార్టీని బలోపేతం చేసుకుంటే వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- శ్రేణులకు దిశానిర్దేశం చేసిన టీపీసీసీ చీఫ్ రేవంత్

**హైదరాబాద్,జనవరి19:** తెలంగాణలో పెద్ద ఎత్తున మెంబర్ షిప్ చేయించాలని కృతనిశ్చయం తో వున్న టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆ దిశగా నేతలు, కార్యకర్తల్ని ముందుకు నడిపిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 5 మండలాలలో పార్టీ బలంగా ఉంటే అసెంబ్లీ గెలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. 35 మండలాలలో బలంగా ఉంటే ఎంపీ స్థానం గెలుస్తాం..600 మండలాలలో పార్టీ బలపడితే

– మిగతా 5లో



# దేశంలో కరోనా విలయతాండవం

మొదటిపేజీ తరువాయి..

కరోనా పరీక్షల సంఖ్య తగ్గడంపై కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. వెంటనే టెస్టుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్రాలకు సూచించింది. మహమ్మారిని సమర్థంగా ట్రాక్ చేసేందుకు, తద్వారా సరైన జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు.. కేసులను ముందస్తుగా గుర్తించడం ముఖ్యమని హెచ్చరించింది. కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు లేఖ రాశారు. కాగా.. గడిచిన 24 గంటల్లో కేసుల సంఖ్య భారీగా పెరిగింది. దేశవ్యాప్తంగా నిన్న 2,82,970 కేసులు నమోదయ్యాయి. దీంతోపాటు.. ఈ మహమ్మారి కారణంగా నిన్న 441 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారంతో పోల్చుకుంటే.. కేసులు, మరణాల సంఖ్య భారీగా పెరిగింది. 44,889 కేసులు, 131 మరణాలు పెరిగాయి. ఈ మేరకు కేంద్ర ఆరోగ్యశాఖ బుధవారం ఉదయం హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. కాగా.. దేశంలో పాజిటివిటి రేటు గణనీయంగా పెరుగుతోంది. రోజువారీ పాజిటివిటీ రేటు 15.13 శాతానికి చేరినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.ప్రస్తుతం దేశంలో 18,31,000 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా నిన్న కరోనా నుంచి 1,88,157 మంది బాధితులు కోలుకున్నారు. వీరితో కలిపి కోలుకున్న వారి సంఖ్య 3,55,136,039 కి చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ సైతం అలజడి సృష్టిస్తోంది. రోజురోజుకూ ఒమిక్రాన్ కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఇప్పటివరకు దేశంలో 8,961 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి. సోమవారంతో పోల్చుకుంటే.. ఒమిక్రాన్ కేసుల సంఖ్య 0.79 శాతం పెరిగింది. దేశంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ కూడా ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు దేశంలో 158.50 కోట్ల టీకా డోసులను వేసినట్లు కేంద్రం తెలిపింది. గత 24 గంటల్లో 76.35 లక్షల డోసులు వేసినట్లు కేంద్రం తెలిపింది. దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ నమోదు కాని కేసులు థర్డ్‌వేవ్‌లో నమోదవుతున్నాయి. నిత్యం రెండు లక్షలకు పైగా కేసులు నమోదవు తున్నాయి. ఈ క్రమంలో కొత్త వేరియంట్ ఒమిక్రాన్ సైతం విస్తరిస్తోంది. దీంతో అంతటా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ భయాందోళనల మధ్య గతేడాది సెకండ్ వేవ్‌లో వణుకుపుట్టించిన బ్లాక్ ఫంగస్ మళ్లీ పంజా విసిరడం ప్రారంభించింది. ప్రస్తుతం మూడో వేవ్‌లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఓ వ్యక్తి బ్లాక్ ఫంగస్‌తో ఆసుపత్రిలో చేరారు. బ్లాక్ ఫంగస్ అతని కన్ను, ముక్కుకు వ్యాపించినట్లు వైద్యాధికారులు తెలిపారు. కరోనా థర్డ్ వేవ్‌లో



ఇదే తొలి కేసు అని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. 45 ఏళ్ళ వ్యక్తికి బ్లాక్ ఫంగస్ సోకిందని, అతనికి మధుమేహం ఉందని వైద్యవర్గాలు తెలిపాయి. ఈ వైరస్ బారిన పడిన వ్యక్తికి షుగర్ కారణంగా బ్లాక్ ఫంగస్ సోకినట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం అతన్ని బ్లాక్ ఫంగస్ వార్డులో చేర్చి, చికిత్స అందిస్తున్నట్లు కాన్పూర్ జీఎస్‌వీఎమ్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కలా తెలిపారు. ఇతను కాన్పూర్ లోని కాంట్ నివాసి అని తెలిపారు. సదరు వ్యక్తికి కరోనా సోకిందని.. ఆతర్వాత బ్లాక్ ఫంగస్ వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు. అతని మధుమేహం సమస్య ఉందని తెలిపారు. ప్రస్తుతం అతని చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. సెకండ్ వేవ్ సమయంలో బ్లాక్ ఫంగస్ భారీగా సోకింది. ఫంగస్ కారణంగా పలువురు కంటి చూపును సైతం కోల్పోయిన విషయం విదితమే. మరోసారి కేసులు నమోదవుతుండడంతో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుకోవాలని, స్టెరాయిడ్లు ఇష్టమొచ్చినట్లు కాకుండా జాగ్రత్తగా వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్లాక్ ఫంగస్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. ఐసీఎంఆర్ పోర్టల్ డేటా ప్రకారం అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పరీక్షలు తగ్గినట్లు కనిపిస్తోందని కేంద్రం తెలిపింది. ఒమిక్రాన్ వేగంగా వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత తరుణంలో టెస్టుల పెంపుపై తక్షణమే దృష్టిసారించాలని సూచించింది. కేసుల వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముమ్మరంగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. టెస్టింగ్‌తో కొత్త క్లస్టర్‌లు, హాట్‌స్పాట్‌లను గుర్తించవచ్చు. తద్వారా కంటైన్‌మెంట్ జోన్‌ల ఏర్పాటు, కాంటాక్ట్ ట్రేసింగ్, క్వారంటైనింగ్, ఐసొలేషన్ తదితర నియంత్రణ చర్యలు తీసుకునేందుకు సులభం అవుతుంది. వైరస్ ముప్పు తీవ్రంగా ఉన్నవారిని కాపాడే అవకాశం ఉంటుంది. లక్షణాలు ఉన్న వారిని, ఎట్ రిస్క్ కాంటాక్ట్‌లను తప్పనిసరిగా పరీక్షించాలని రాష్ట్రాలకు సూచనలు చేసింది కేంద్రం.. దీంతో.. దేశవ్యాప్తంగా కోవిడ్ నిర్ధారణ పరీక్షల సంఖ్య మరింత ఊపందు కోనుంది.. ఇప్పటికే భారీ సంఖ్యలో పాజిటివ్ కేసులు వెలుగు చూస్తుండగా.. టెస్ట్‌ల సంఖ్య పెరిగితే.. కేసులు మరింత భారీగా నమోదు అయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు.కరోనా వ్యాప్తి దృష్ట్యా అంతర్జాతీయ విమాన సర్వీసుల విషయమై తాజాగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ విమాన సర్వీసులపై నిషేధాన్ని మరోసారి పొడిగించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ నిషేధాన్ని ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తున్నట్టు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డీజీసీఏ బుధవారం ప్రకటించింది. దేశంలో కరోనా కేసులు మళ్లీ క్రమంగా పెరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇక కరోనా కారణంగా 2020 మార్చి 23 నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులపై నిషేధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో 2020 మార్చి నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులను రద్దుచేసినప్పటికీ 'వందే భారత్ మిషన్' కింద కొన్ని దేశాలకు ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. అలాగే ఎయిర్ బుబుల్ ఒప్పందంలో భాగంగా అమెరికా, యూకే, యూఏఈ, కెన్యా, భూటాన్, ఫ్రాన్స్ సహా సుమారు 40 దేశాలకు విమానాలు నడుపుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రత్యేక సర్వీసులకు నిషేధం నుంచి మినహాయింపు ఇచ్చింది. అలాగే కార్గో సర్వీసులు కూడా యథావిధిగా నడుస్తాయని ప్రకటించింది. ఇక గతేడాది నవంబర్ 26న అంతర్జాతీయ విమాన సర్వీసులను డిసెంబర్ 15 నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది డీజీసీఏ. కానీ, ఆ తర్వాతి రోజే ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు పౌర విమానయాన శాఖ, డీజీసీఏ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి. ఇంటర్నెషనల్ విమానాలపై బ్యాన్ అలాగే కొనసాగుతుందని ప్రకటించాయి. అయితే, ఎప్పటివరకు ఈ నిషేధం ఉంటుందనేది చెప్పలేదు. బుధవారం ఈ నిషేధాన్ని ఫిబ్రవరి 28 వరకు పొడిగిస్తున్నట్టు ప్రకటించాయి.

## 50శాతం వ్యాక్సిన్ తీసుకున్న టీనేజర్స్

మొదటిపేజీ తరువాయి..

వ్యాక్సిన్అందించడంలో భారత్ మరో ఘనతను సాధించింది. దేశంలో 15-18 ఏళ్ల వయస్సు ఉన్న 50 శాతం యువకులు వ్యాక్సిన్ మొదటి డోసును పంపిణీ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యువకులను ప్రశంసించారు. 15-18 ఏళ్ల మధ్య వయస్సున్న 50శాతం మంది యువకులు మొదటి డోస్ టీకా తీసుకోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా ప్రశంసల వర్షం కురిపించారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా చేసిన ట్వీట్‌కు ప్రధాని మోదీ రీట్వీట్



చేశారు. యువత, యువ భారతదేశం మార్గాన్ని చూపుతోంది! ఇది ప్రోత్సాహకరమైన వార్త. నం ఇదే వేగాన్ని కొనసాగిద్దాం. టీకాలు వేయడం, తీసుకోవడం,అన్ని కరోనా సంబంధిత ప్రోటోకాల్ లను పాటించడం చాలా ముఖ్యం. మనమందరం కలిసి ఈ మహమ్మారిపై పోరాడదాం..' అంటూ ట్విట్ చేశారు. అంతకుముందు మన్సుఖ్ మాండవియా ట్విట్ చేస్తూ.. భారత్ కోవిడ్‌పై చేస్తున్న పోరాటంలో కీలక రోజని.. 15-18 ఏళ్ల మధ్య ఉన్న మన యువకులలో 50? కంటే ఎక్కువ మంది కరోనా వ్యాక్సిన్ మొదటి డోసు పొందారని ట్విట్ చేశారు. టీకా పట్ల మీ ఉత్సాహం ప్రజలకు మరింత స్ఫూర్తినిస్తోందంటూ ట్విట్ చేశారు. కాగా.. గత 24 గంటల్లో 76 లక్షల కంటే ఎక్కువ మోతాదుల వ్యాక్సిన్ డోస్‌లను పంపిణీ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బుధవారం ఉదయం వరకు 158.88 కోట్లకు పైగా టీకా డోసులను పంపిణీ చేసినట్లు కేంద్రం తెలిపింది.

## మార్చి నాటికి కరోనా కథ కంచికి

మొదటిపేజీ తరువాయి..

దేశంలో కరోనా థర్డ్‌వేవ్ నడుస్తోంది. ప్రతిరోజూ దేశవ్యాప్తంగా దాదాపు 3లక్షల కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. గత రెండేళ్లుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కరోనా ఎప్పటికీ నాశనం అవుతుందోనని ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో కరోనా ఎప్పటికి అంతమవుతుందో అన్న అంశంపై ఐసీఎంఆర్ అధికారి స్పందించారు. దేశంలోని ప్రజలందరూ మాస్కులు వాడుతూ వ్యక్తిగత దూరం పాటిస్తున్నారని, ప్రజలు ఇదే మాదిరిగా పోరాటం కొనసాగిస్తే.. ఎటువంటి కొత్త వేరియంట్లు పుట్టకపోతే మార్చి 11 నాటికి కరోనా ఎండెమిక్‌గా అంటే సాధారణ ఫ్లూగా మారిపోతుందని డా.సమీరన్ అభిప్రాయపడ్డారు. ఒమిక్రాన్ స్థానాన్ని భర్తీ చేసే కొత్త వేరియంట్లు రావని తాము విశ్వసిస్తున్నామని ఆయన తెలిపారు. తమ లెక్కల ప్రకారం ఒమిక్రాన్ వేరియంట్ మూడు నెలల పాటే ఉంటుందన్నారు. డిసెంబర్ 11న మొదలైన ఒమిక్రాన్ వేరియంట్ మార్చి 11తో ముగుస్తుందన్నారు. ప్రస్తుతం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కరోనా వేవ్ ఒకే విధంగా లేదన్నారు. ఢిల్లీ, ముంబైలో కరోనా కేసులు పతాక స్థాయికి చేరతాయో లేదో అన్న విషయంపై మరో రెండు వారాల పాటు వేచి చూడాలన్నారు.

## టీకా ప్రభావం 6నెలలే

మొదటిపేజీ తరువాయి..

సంచలనాత్మక దీర్ఘకాలిక అధ్యయనం, వయస్సుతో పాటు, కోవిడ్‌కు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తి స్థాయిలు కూడా క్షీణిస్తాయని సూచించింది. 'మా అధ్యయన ఫలితాలు ఇతర ప్రపంచ అధ్యయనాలతో సమానంగా ఉన్నాయి. ఇక్కడ దాదాపు 30 శాతం మంది వ్యక్తులు 6 నెలల తర్వాత రక్షిత రోగనిరోధక శక్తి స్థాయిల కంటే యాంటీబాడీ స్థాయిలను కలిగి ఉన్నారని మేము కనుగొన్నాము.ఈ వ్యక్తులు అధిక రక్తపోటు మరియు మధుమేహం వంటి కోమోర్బిడీటీలతో ఎక్కువగా 40 ఏళ్లు పైబడి ఉన్నారు.'అని అధ్యయనంలో భాగమైన ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డి చెప్పారు. 'మధుమేహం, రక్తపోటు ఉన్న 40 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న స్త్రీ, పురుషులలో కరోనా సంక్రమణకు ఎక్కువ ప్రమాదం కలిగి ఉంటారు. ఈ వ్యక్తులు 6 నెలల తర్వాత బూస్టర్ మోతాదుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఏఐజీ అధ్యయనం, ఆసియన్ సహకారంతో తీసుకోబడింది.' అని హెల్త్ ఫౌండేషన్ వారు అన్నారు.'ప్రస్తుతం, ముందుజాగ్రత్త డోస్ లేదా బూస్టర్ డోస్ కోసం 9 నెలల గ్యాప్ జనాభాలో 70 శాతం మందికి ప్రయోజనం చేకూరుస్తుంది. వారు 6 నెలలకు మించి తగినంత యాంటీబాడీ స్థాయిలను కలిగి ఉంటారు. అయినప్పటికీ, మన దేశంలోని స్కేల్‌ను పరిగణనలోకి తీసుకుంటే, 30 శాతం జనాభా, ముఖ్యంగా కోమోర్బిడ్ పరిస్థితులు ఉన్నవారు. పూర్తిగా టీకాలు వేసిన 6 నెలల తర్వాత ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నవారు కూడా ముందు జాగ్రత్త మోతాదు కోసం పరిగణించాలి.'అని అధ్యయనంలో పాల్గన్న ఓ వైద్యుడు వెల్లడించారు. డాక్టర్ రెడ్డి చెప్పారు. ఓమిక్రాన్ వేరియంట్‌ను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం దేశంలో అంటువ్యాధులు పెరుగుతున్నాయని టాప్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ చెప్పారు.



'అదృష్టవశాత్తూ, టీకా ప్రభావం, వైవిధ్యం యొక్క అంతర్గత స్వభావం మరియు జనాభాలో సహజ రోగనిరోధక శక్తి వంటి బహుళ కారకాల కారణంగా వ్యాధి యొక్క తీవ్రత స్వల్పంగా ఉంటుంది. అయితే, మేము కనిష్ట వ్యాప్తిని నిర్ధారించగల మరియు వీలైనంత ఎక్కువ మంది వ్యక్తులను రక్షించగల వ్యూహాలను రూపొందించాలి. ప్రస్తుత వ్యాక్సిన్‌ల ప్రభావాన్ని దీర్ఘకాలికంగా అర్థం చేసుకోవడం మరియు నిర్దిష్ట జనాభా, జనాభా సమూహాలకు త్వరగా బూస్టర్ అవసరమా అని చూడటం ఈ అధ్యయనం లక్ష్యంగా పెట్టుకుంది' అని డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డి చెప్పారు.

# తెలంగాణలో కరోనా విజృంభణ

మొదటిపేజీ తరువాయి..

కార్పొరేషన్ కార్యాలయాలు ఇలా అన్ని ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది కూడా పాజిటివ్ బారిన పడుతు న్నారు. ఈ క్రమంలో తెలంగాణలో 20 లక్షల మందికి కరోనా లక్షణాలు ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ సర్వేలో తేలింది. మున్ముందు కేసులు మరింతగా పెరవచ్చునని సర్వే అంచనా వేసింది. ఒమైక్రాన్ కూడా వేగంగా వ్యాప్తి చెందుతోందని, రానున్న రెండు వారాల్లో కేసులు పెరుగుతాయని వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది. డిసెంబర్ రెండవ వారం నుంచి ఏఎన్ఎంలు, అంగన్ వాడీలు, ఆశావర్కర్లు చేసిన ఫీవర్ సర్వేలో 20 లక్షల మందికిపైగా కరోనా స్వల్ప లక్షణాలతో బాధపడుతున్నట్లు తేలింది. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే 15 లక్షల మందికి పైగా కేసులు నమోదయ్యాయని, అలాగే జిల్లాల్లో కూడా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొంటూ సర్వే నివేదికను వైద్య ఆరోగ్యశాఖ



ప్రభుత్వానికి అందజేసింది. తాజాగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఉప్పర్‌పల్లి కోర్టులో కరోనా కలకలం సృష్టించింది. కోర్టులో పనిచేసే జడ్జీలతో పాటు సిబ్బంది కోవిడ్ బారిన పడ్డారు. ఇద్దరు జడ్జీలు.. ఓ కోర్టు సిబ్బంది కరోనా బారిన పడ్డారు. దీంతో కోర్టులో పనిచేసే మిగతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హోం ఐసోలేషన్ లో ఉంటూ.. కరోనా టెస్టులు చేయించుకుంటున్నారు. మరోవైపు రాష్ట్రంలో కరోనా విజృంభణ కొనసాగుతూనే ఉంది. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు మూడువేలకు చేరువలో కొత్త కేసులు నమోదు అయ్యాయి. వైరస్ కారణంగా ఇద్దరు చనిపోయారు. గడిచిన మూడ్రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 7,477 కొత్త కేసులు నమోదయ్యాయి. సెలవులకు సిటీలు, టౌన్ల నుంచి లక్షలాది జనం ఊర్లకు వెళ్లడం, ప్రయాణాలు, వేడుకల్లో కరోనా రూల్స్ పాటించకపోవడం వల్లే కొవిడ్ కేసులు పెరుగుతున్నట్లు మెడికల్ ఆఫీసర్లు చెబుతున్నారు. వైరస్ లక్షణాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో టెస్టుల కోసం జనం బారులు తీరుతున్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి, వరంగల్ జడ్పీచైర్ పర్సన్ జ్యోతికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అలాగే మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌కు కూడా కరోనా సోకింది. జిల్లాలో పంట నష్టంపై మంత్రులు నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు గండ్ర దంపతులు,ఎమ్మెల్యే పర్యటించారు. ఆపై మంత్రులతో నర్సంపేట నుంచి హెలికాప్టర్‌లో గండ్ర దంపతులు హైదరాబాద్‌కు కలిసి వెళ్లారు. అయితే జ్వరం రావడంతో పరీక్షించుకోగా కరోనా పాజిటివ్ అని తేలింది. మరోవైపు భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్‌తో పాటు భూపాలపల్లి ఎస్ఐకి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో కరోనా థర్డ్ వేవ్ కరాళ నృత్యం చేస్తోంది. ప్రతి రోజు వందల్లో కేసులు నమోదవుతున్నాయి. మరీ ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలో రికార్డు స్థాయిలో కేసులు నమోదవడం కలకలం రేపుతోంది. సింగరేణి కార్మికులతోపాటు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో కోవిడ్ బారిన పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో కరోనా కేసుల సంఖ్య పెరగడంతో మళ్లీ పరిస్థితి మొదటికొచ్చింది. గత పక్షం రోజులుగా పాజిటీవ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. మంచిర్యాల జిల్లాలో కరోనా పంజా విసురుతోంది. థర్డ్ వేవ్‌లో పాజిటీవ్ రేటు పెరుగు తుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, క్లస్టర్, అర్బన్ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆస్పత్రి, మొబైల్ టెస్టింగ్ సెంటర్లతోపాటు సింగరేణి ఏరియా ఆస్పత్రుల్లో ఒకే రోజు ఏకంగా 451 మందికి కరోనా సోకినట్లు నిర్ధారణ అయింది. ఒకేసారి కేసుల సంఖ్య అమాంతం పెరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. పెద్దపల్లి జిల్లాలో కరోనా కోరలు చాస్తోంది. నిన్న ఒక్కరోజే 471 మందికి కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గోదావరిఖని ప్రాంతంలోనే ఎక్కువగా 226 మందికి కరోనా అని తేలింది. కరోనా వేగంగా వ్యాప్తి చెందుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఇదిలాఉండగా హైదరాబాద్ అత్తాపూర్‌కు చెందిన నావల్, వ్యాస్ దంపతులకు ఐదు రోజుల కింద పాప పుట్టింది. రెండు రోజులుగా పాపకు తీవ్రంగా జ్వరం వస్తుండటంతో.. కరోనా సోకిందన్న అనుమానంతో మంగళవారం హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌కు బేబీని తీసుకువచ్చి కరోనా టెస్టు చేయించారు.

రాష్ట్రంలో కొవిడ్ నియంత్రణ చర్యలపై 20న మంత్రులు సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు.. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. సమావేశంలో జిల్లాల వారీగా కొవిడ్ నియంత్రణ చర్యలు, ప్రస్తుత పరిస్థితి, వ్యాక్సినేషన్‌పై మంత్రులు జిల్లా కలెక్టర్లతో చర్చించనున్నారు. కొవిడ్ కేసులు అధికమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. కొవిడ్ నివారణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2 కోట్ల టెస్టింగ్ కిట్లతో పాటు ఒక కోటి హెూం ఐసోలేషన్ కిట్లను కూడా సిద్ధం చేశారు. ఏఎన్ఎం సబ్ సెంటర్లతో పాటు పీహెచ్‌సీ స్థాయిల్లో కరోనా సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో కొవిడ్ నియంత్రణ చర్యలపై 20న మంత్రులు సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు.. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. సమావేశంలో జిల్లాల వారీగా కొవిడ్ నియంత్రణ చర్యలు, ప్రస్తుత పరిస్థితి, వ్యాక్సినేషన్‌పై మంత్రులు జిల్లా కలెక్టర్లతో చర్చించనున్నారు. కొవిడ్ కేసులు అధికమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. కొవిడ్ నివారణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2 కోట్ల టెస్టింగ్ కిట్లతో పాటు ఒక కోటి హెూం ఐసోలేషన్ కిట్లను కూడా సిద్ధం చేశారు. ఏఎన్ఎం సబ్ సెంటర్లతో పాటు పీహెచ్‌సీ స్థాయిల్లో కరోనా సేవలు అందిస్తున్నారు.

## మేడారం జాతరపై మంత్రి సత్యవతి సమీక్ష

### కరోనా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు

హైదరాబాద్,జనవరి19: తెలంగాణకే తలమానికమైన సమ్మక్క-సారక్క జాతర ఏర్పాట్లను మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమ్మక్క-సారక్క జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో కరోనా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలను నుంచి రోజుకు సుమారు 3 లక్షల మంది అమ్మవార్ల దర్శనం కోసం విచ్చేస్తారని అంచనా వేసినట్లు ఆమె పేర్కొన్నారు. భక్తుల ఆరోగ్య దృష్ట్యా జాతరలో మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కరోనా కారణంగా షిఫ్ట్‌వైజ్‌గా భక్తులు దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశామని, వీఐపీ పాస్‌లపై టైమింగ్ స్లాట్ ఇవ్వబోతున్నామని ఆయన తెలిపారు. జాతర దగ్గరలో భూమి కోనేందుకు ప్రయత్నిస్తున్నామని, జాతరకు కేంద్ర నుంచి ఎలాంటి నిధులు రాలేదని ఆమె స్పష్టం చేశారు. ఈ సారి సమ్మక్క-సారక్క జాతరకు ఫిబ్రవరి 18వ తేదీన సీఎం కేసీఆర్ వస్తున్నట్లు ఆమె వెల్లడించారు.



## ఎన్నికల ప్రధాన అధికారి శశాంక్ గోయల్ బదిలీ

### కేంద్ర సర్వీసులకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు

న్యూఢిల్లీ,జనవరి19: తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శశాంక్ గోయల్ కేంద్ర సర్వీసులకు బదిలీ అయ్యారు. శశాంక్ గోయల్‌ను కేంద్ర సర్వీసులకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, శిక్షణశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా ఉన్న శశాంక్



గోయల్.. కేంద్ర కార్మిక శాఖ అదనపు కార్యదర్శిగా నియమితులయ్యారు. గతంలో శశాంక్ గోయల్ కార్మిక, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సేవలు అందించారు. అంతేకాకుండా ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గానూ పనిచేశారు. కాగా 1990 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి శశాంక్ గోయల్ ఇక నుంచి కేంద్ర కార్మిక శాఖ అదనపు కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహించనున్నారు. అయితే 13 మంది అదనపు కార్యదర్శి స్థాయి అధికారులను మంగళవారం కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ శాఖ బదిలీ చేసింది. అందులో తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి శశాంక్ గోయల్‌తో పాటు మధ్యప్రదేశ్ క్యాడర్‌కు చెందిన వీఎల్ కాంతా రావు కూడా ఉన్నారు. వీఎల్ కాంతా రావు కేంద్ర టెలీ కమ్యూనికేషన్స్ శాఖలో అదనపు కార్యదర్శిగా నియమితులయ్యారు.

## డీఏ పెంపు ఉత్తర్వులు జారీ

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షతన ప్రగతి భవన్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల (కరువు భత్యం) కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తున్న నేపథ్యంలో తాజాగా ఆ మూడు డీఏల చెల్లింపునకు కేబినెట్ ఆమోదం తెలపడంతో ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. కోవిడ్ మహమ్మారి కారణంగా రెండేళ్లుగా డీఏల చెల్లింపులో జాప్యం ఏర్పడింది. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడడంతో మూడు డీఏలను ఒకేసారి చెల్లించేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మూడింటికి కలిపి 10.01 శాతం చెల్లింపులకు నిన్న మంత్రిమండలి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మంత్రివర్గంలో నిర్ణయం మేరకు ఇవాళ ఉత్తర్వులు జారీ అయ్యాయి.



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్ ప్రేమ్ దీప్ ను కలిసి సన్మానించిన వట్టిమల్ల సర్పంచ్ కొమ్ము స్వప్న దేవరాజ్, మాజీ సర్పంచ్ అంజయ్య



జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కరోనా నుండి తొందరగా కోలుకోవాలని తరిగొప్పుల మండల బొంతగట్టు నాగారం గ్రామంలో ఏడు పోచమ్మల గుడి దగ్గర ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరి కాయలు కొట్టిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు

## గాంధీ ఆసుపత్రిలో వ్యక్తి ఆత్మహత్య

**సికింద్రాబాద్ జనవరి 19 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి లో ఓ గుర్తు తెలియని వ్యక్తి సూసైడ్ కు పాల్పడ్డారు..నార్త్ జోన్ అడిషనల్ డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. వెంకటేశ్వర్లు కథనం ప్రకారం గాంధీలోని ఓపీ బ్లాక్ లోన బుధవారం మద్యాహ్నం సమయంలో 3వ ఫ్లోర్ నుంచి ఓ గుర్తు తెలియని వ్యక్తి (50) కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమీపంలోని కాజువల్ వార్డుకు తీసుకెళ్ళగా అక్కడ ట్రీట్మెంట్ తీసుకుంటూ చనిపోయాడు. ఓపీ బ్లాక్ ఇంటర్నల్ లాన్ పైన చుట్టూ రేలింగ్ ఉన్నందున కాలు జారి పడే అవకాశం లేదని, ఇది ఆత్మహత్యగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి కరోనా సోకిందా...? మానసిక స్థితి బాగా లేదా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి ఆచూకి కోసం మిస్సింగ్ అయిన వ్యక్తుల వివరాలతో డెడ్బాడీని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.



గాంధీలో ఆత్మహత్యకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తి డెడ్బాడీ





చిల్పూర్ మండల కేంద్రంలో, కొండాపూర్ గ్రామంలో పలు కాంక్రీట్ సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రజిత రవీందర్, ఎంపీటీసీ ఎల్లమ్మ ఎల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాలి ప్రవీణ్, వెలిశాల కనుకయ్య, జొడిముంతల అరుణ, జొడిముంతల శుభ, కొండ తిరుపతి తదితరులు

## టియుటిఎఫ్ 2022 క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన జనగామ కలక్టర్

**జనగామ జనవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముద్రించిన (టియుటిఎఫ్) 2022 క్యాలెండర్, డైరీని జనగామ జిల్లా కలక్టర్ సి. హెచ్. శివ లింగయ్య క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్, ప్రధాన కార్యదర్శి నిమ్మ భగవాన్ రెడ్డి, లింగాల ఘనపురం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్టబత్తిని భాస్కర్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, జిల్లా కార్యదర్శులు కేమిడి భాస్కర్, ఎ. భీమా పాల్గొన్నారు.





జనగామ జిల్లా బచ్చన్నపేట పోలీస్ కానిస్టేబుల్ నీలం అనిల్ కుమార్ పోలీస్ విధి నిర్వహణలో పది యేండ్లు పూర్తయిన సందర్భంగా సన్మానం చేసిన జాతీయ మాలల ఐక్య వేదిక విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల్ మాల పాల్గొన్న10వ వార్డ్ మెంబర్ ఎద్దు హరీష్, సమ్మేశ్వర్, పోలీస్ అధికారులు



బహుజన రాజ్యాధికార యాత్ర సందర్భంగా జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం వెల్ది గ్రామంలో మొబైల్ డిజిటల్ ద్వారా ప్రచార నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రాజశేఖర్, ఖిలాషాపూర్ అధ్యక్షులు జీలకర దివాకర్, కొయ్యడ శేఖర్, కొయ్యడ ఠాగూర్. గుర్రాల కార్తీక్, సోషల్ మీడియా ఇంచార్జి శాగ అరుణ్.

### హైదరాబాద్‌లో మార్చి 13న
## మాదిగ విద్యార్థి గర్జన మహాసభ

**జనగామ జనవరి 19 (ప్రజామంటలు):** వర్గీకరణ మాదిగల జన్మహక్కు అని, మార్చి 13న మాదిగ విద్యార్థి గర్జన మహాసభ జయప్రదం చేయాలని ఎం.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఎం.ఆర్.పి.ఎస్ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ఎం.ఇ.ఎఫ్ జాతీయ సంయుక్త కార్యదర్శి చెప్యాల ప్రసాద్ మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కొయ్యడ మల్లేష్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా కో-ఆర్డినేటర్ సీసా శ్రీధర్ గౌడ్ ల తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో న్యాయబద్ధంగా అందాల్సిన వాటా దక్కక దగాకు గురైందని, రిజర్వేషన్లు ఎవరి జనాభా ప్రకారం వారు సమానంగా పంచుకోవాలని సూచించిన ,ఒక సామాజిక వర్గమే దశాబ్దాల తరబడి రిజర్వేషన్లను ఏకపక్షంగా దోపిడీ చేస్తూ మాదిగ, మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేశారని, దశాబ్దాల కాలంగా రిజర్వేషన్లలో జరుగుతున్న ఏకపక్ష దోపిడికి స్వస్తిపలికి వర్గీకరణతో కూడిన నూతన శకనికి నాంది పలికేందుకు మాదిగ విద్యార్థులు యుద్ధ సైనికులై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఎఫ్ రాష్ట్ర నాయకులు సుద్దాల కుమారస్వామి మాదిగ, ఒ.యు. అసిస్టెంట్ ప్రొ. కాంతి జగన్ మాదిగ, ఎం.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షురాలు కానుగంటి కవిత మాదిగ, ఎం.ఎస్.పి (స్టే) ఘనపుర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సందేన రవీందర్ మాదిగ, ఇంచార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా నాయకులు నిర్మాల భాస్కర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, కోడిదేటి కుమార్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర నాయకులు రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.వై.ఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ మేడ స్వామి మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా ఇంచార్జి పైసా రాజశేఖర్ మాదిగ, వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ మాదిగ, జిల్లా నాయకులు చక్రపాణి మాదిగ, సీనియర్ నాయకులు గుర్రం శ్యామ్ సన్ మాదిగ, కొమ్మగాళ్ల కృష్ణమాదిగ, నలిమేల నాగరాజు మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, జిల్లా నాయకులు ఇనుముల అనిల్ మాదిగ, చాడ ఏలీయా మాదిగ, అరూరి శ్రీనివాస్ మాదిగ, సుంచు సురేందర్ మాదిగ, అల్వల అనిల్ మాదిగ, కార్తీక్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ ఆఫీసర్ చాణక్య సేవలు ప్రశంసనీయం

**- మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**

**జనగామ జనవరి 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో గత 7 సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికులకు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చాణిక్య చేసిన సేవలు ప్రశంసనీయమని భవన నిర్మాణ రంగాల సంఘము, జనగామ జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు సి. హెచ్. రాజారెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘము జనగామ జిల్లా అధ్యక్షులు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా పనిచేసిన చాణిక్యకు వీడ్కోలు నూతన ఆఫీసర్ కుమారస్వామి స్వాగత సభలో ఆయన ముఖ్య అతిథి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.... అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, చాణిక్య కార్మిక పక్షపాతి అని కార్మికులు ఎన్నడూ మరచిపోరని అన్నారు. ఉద్యోగరీత్యా బదిలీలు సహజమని అంటూ కార్మికుల మనోభావాలను అర్థం చేసుకుని వృత్తిని కొనసాగించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో ఇంకా కొంత మంది లబ్ధి దారులు డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయంలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఆఫీసర్ కుమారస్వామి కార్మికులకు అందు బాటలో ఉండి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా చాణక్య మాట్లాడుతూ విధి నిర్వహణలో సహకారం అందించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని శాలువాల కప్పి పులమాలలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు సుద్దాల యాదగిరి, వేల్పుల అబ్రహం, లింగాల రాములు, మాయిండ్ల సోమయ్య, బుద్ధ నరేష్, చింతల సురేష్, భారతాల ఉపేందర్, తేజావత్ విజయ, పాకాల స్వామి, మహమ్మద్ పాషా, కె శ్రీనివాస్, గోలనుకొండ నాగరాజు, దామెర చంద్రశేఖర్, ఎర్రబెల్లి పోషయ్య తదితరులు పాల్గొన్నారు.



### స్వచ్ఛత గేయమును డిజిటల్‌పై ప్రారంభించిన
## చైర్పర్సన్ డాక్టర్ శ్రావణి ప్రవీణ్

**జగిత్యాల జనవరి 19 (ప్రజామంటలు):** అజాధి కా అమృత్ మహోత్సవ్ మరియు స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో హర్ దడకన్ హై స్వచ్ఛ భారత హై లో భాగముగా కొత్త బస్ స్టాండ్ వద్ద డిజిటల్ స్క్రీన్ పై "స్వచ్ఛత గేయమును" ప్రారంభించిన మున్సిపల్ చేర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్, కమిషనర్ స్వరూపరాణి ఈ సందర్భముగా చేర్ పర్సన్ మాట్లాడుతూ.... స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో పట్టణ ప్రజలు అందరూ పాల్గొని జగిత్యాల పట్టణమును స్వచ్ఛతలో ముందుంచాలని ప్రజలు వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరముల పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛసర్వేక్షన్ 2022లో ప్రజలందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా కమిషనర్ మాట్లా డుతూ....ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, మున్సిపల్ వాహనమునకు చెత్తను తడి మరియు పొడి వేరుగా అంధించాలని, ప్లాస్టిక్ నిషేదం పాటించాలని ఇంట్లోనే హోమ్ కంపోస్టింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు దాసరి లావణ్య ప్రవీణ్, జంబర్తి రాజ్ కుమార్, కుసరి అనిల్, క్యాదాసు నవీన్, తోట మల్లికార్జున్, అల్లే గంగసాగర్, బొద్ల జగదీష్, కప్పల శ్రీకాంత్, ముస్కు నారాయణ రెడ్డి, గుర్రం రమేష్, కో.అప్షన్ రియజుద్దీన్, వడకపురం శ్రీనివాస్, నాయకులు వొద్ది రామ్మోహన్, బాలె శంకర్, వల్లెపు మోగిలి, మేక పవన్, డిష్ జగన్, అరుముల్ల పవన్, కొత్తకొండ అంజయ్య, ముఖీమ్, పులి శ్రీధర్, డి.ఈ రాజేశ్వర్ రావు, టిపిఎస్ శ్యామ్ సుందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాము, మున్సిపల్ మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### 20 రోజుల్లోనే 1000 పుస్తకాలు అమ్ముడుపోయి
## చరిత్ర సృష్టించిన 'ఇగురం'

**రచయితను అభినందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**కరీంనగర్ జనవరి 19 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆవునూరుకు చెందిన గంగాడి సుధీర్ రచించిన 'ఇగురం' సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన 20 రోజుల్లోనే వెయ్యి కాపీలు అమ్ముడుపోయింది, ఇవాళ మర్యాదపూర్వకంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని రచయిత హైదరాబాద్లోని తన కార్యాల యంలో కలిసి 'ఇగురం' పుస్తకం అందజేశారు. సాహిత్య పరంగా 20 రోజుల్లో వెయ్యి కాపీలు 'ఇగురం' అమ్ముడు అయినందుకు మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ యాస భాష సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేలా పుస్తకం రచించినందుకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి రచనలు చేసి మంచి రచయితగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రచయిత త్వరలోనే మలి ముద్రణకు 'ఇగురం' వెళ్తుందని, విద్యార్థులకు తప్పక చేరాల్సిన ఈ పుస్తకాన్ని టీడీఎఫ్ కవితా చల్ల, వెంకటాపూర్ సర్పంచ్ కోల నర్సయ్య మాదిరి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి విద్యాలయాలకు అందిస్తే మరింత సంతోషం అని రచయిత గంగాడి సుధీర్ తెలియజేశారు.



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత, కూచుకుళ్ల దామోదర్ రెడ్డిలు శాసనమండలిలో ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



## కోవిడ్ తో వైద్య విద్యార్థుల పరేషాన్

సికింద్రాబాద్, జనవరి 19 (ప్రజా మంటలు): కరోనా కేవలం సాధారణ ప్రజలనే కాకుండా వైద్య విద్యార్థులకు నానా రకాల ఇబ్బందులను పెడుతోంది. గాంధీ ఆసుపత్రిలో మెడికల్ కాలేజీకి చెందిన పలువురు పీజీ స్టూడెంట్స్, ఎంబీబీఎస్ విద్యార్థులు, హౌజ్ సర్జన్లు , ఫ్యాకల్టీలు కోవిడ్ సోకగా, వీరు హోం క్వారంటైన్లో ఉంటున్నారు. బుధవారం వరకు మొత్తం 50 మంది పీజీలు, 38 మంది హౌజ్ సర్జన్లు, 35 మంది ఎంబీబీఎస్ స్టూడెంట్స్, 12 మంది ఫ్యాకల్టీ లు కరోనా బారిన పడినట్లు మెడికల్ కాలేజీకి చెందిన జూడా ప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే ఈ సారి పీజీ కౌన్సిలింగ్ ప్రక్రియలో చాలా జాప్యం జరగడంతో ఈ ఏడాది ఇప్పటివరకు కొత్త పీజీ స్టూడెంట్స్ బ్యాచ్ రాలేదు. దాంతో కేవలం రెండు బ్యాచ్ల పీజీలు కోవిడ్, నాన్ కోవిడ్ డ్యూటీలు చేయడం ఇబ్బందిగా మారుతోంది. దీనికి తోడుగా కరోనా సోకుతుండటంతో విధులకు గైర్హాజర్ అవుతున్న వారి విధులను కూడ మిగిలిన వారు నిర్వర్తించడంతో పని భారం బాగా పెరుగుతోందని వారు వాపోతున్నారు.

**కోవిడ్ వచ్చాక ఒత్తిడి పెరిగింది**

**– మణి కిరణ్ రెడ్డి, పీజీ స్టూడెంట్ (జూడా గాంధీ యూనిట్ ప్రెసిడెంట్)**



కోవిడ్ పాండమిక్ ప్రారంభమైన తర్వాత వైద్య విద్యార్థులపై ఒత్తిడి పెరిగిందనేది వాస్తవం. గత 2 వేవ్ లతో పాటు ప్రస్తుత థర్డ్ వేవ్ లో కూడ ఎంబీబీఎస్, పీజీ స్టూడెంట్స్ చాలా మంది వైరస్కు ఇన్ఫెక్ట్ అవుతున్నారు. ఓ వైపు కోవిడ్ పేషెంట్లకు ట్రీట్మెంట్ అందిస్తూనే తాము రిస్క్ బారిన పడకుండా నానా తంటాలు పడాల్సి వస్తుంది. కోవిడ్ తమ పాలిట పెద్ద సవాలుగా మారింది.

**ఇప్పుడు ఒక బ్యాచ్ తగ్గింది, పనిభారం ఎక్కువైంది**

**గౌరి ప్రియాంక, గాంధీ పీజీ స్టూడెంట్**

ఒక ఏడాదికి 170 చొప్పున పీజీ స్టూడెంట్స్ బ్యాచ్ ఉంటుంది. కాని ఈ ఏడాది పీజీ కౌన్సిలింగ్ నిర్వహణలో తీవ్ర జాప్యం జరగడంతో ఇప్పటి వరకు ఈ ఏడాది కొత్త బ్యాచ్ రాలేదు. దాంతో కేవలం 2 బ్యాచ్ల స్ట్రెంథ్ తో మొత్తం పని చేయాల్సి రావడం చాలా ఇబ్బందిగా మారింది. ఓ వైపు కోవిడ్, మరో వైపు నాన్ కోవిడ్ పేషెంట్లను చూడాల్సి వస్తుంది. ప్రస్తుతం 50 మంది పీజీలు కోవిడ్ ఇన్ ఫెక్ట్ కావడంతో వారంతా హోం క్వారంటైన్ కే పరిమితం కావడంతో మాపై మరింత పనిభారం పెరిగింది.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్చండి

**ఇబ్రహీంపట్నం జనవరి 19 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మరియు మండలంలోని అన్ని గ్రామాలలో బడి ఈడు పిల్లలను మరియు దివ్యాంగుల సర్వే బుధవారం నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా బడి బయట పిల్లలను గుర్తించి నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాదె శ్రీనివాస్, సి.ఆర్.పి. లు రవీందర్ మరియు శివరాం పాల్గొన్నారు.





ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో సుద్దాల దేవన్న 55 సంవత్సరాలు గీత కార్మికుడు, ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి జారి పడటంతో అక్కడ ఉన్న వ్యక్తులు చూసి హుటాహుటిన మెట్పల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి

## స్వచ్ఛ సర్వేక్షన్ పై ప్రజలకు అవగాహన కల్పించిన కమీషనర్

**జగిత్యాల జనవరి 19 (ప్రజామంటలు):** పట్టణములోని టవర్ ప్రాంతములో ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహనలో భాగముగా "వైకుంఠపాలి" (స్నేక్స్ & లాడర్స్) ఆటను ప్రజలతో ఆడిస్తూ అవగాహన కల్పించారు. పట్టణ ఫంక్షన్ హాల్ యజమానులతో మరియు స్క్రాప్ షాప్ యజమానులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు ఇంటి ఇంటి తడి పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేదం, సిటిజన్ బడ్డి



అప్ మరియు మొదలగు వాటిపై అవగాహన కల్పించాడనికి వైకుంఠపాలి ఆడించడం జరుగుచున్నదని తెలిపారు. అలాగే ఫంక్షన్ హాల్ యజమానులు తప్పనిసరిగా హాల్స్ యందు ప్లాస్టిక్ రహిత పంక్షన్స్ నిర్వహించాలని వాటి దిశగా ప్రజలకు మరియు భావితరాలకు ఆరోగ్య వాతావరణం అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అలాగే పంక్షన్ హాల్ నుండి వచ్చే వ్యర్థములతో అక్కడే కంపోస్టు పిట్ ఏర్పాటు చేసి కంపోస్టింగ్ చేసుకోవాలని అవగాహన కల్పించారు. వీరి వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ రాము, జవాన్లు మరియు సిబ్బంది ఉన్నారు.

## గాంధీ అర్బన్ సెంటర్లో '5 గురు హెల్త్స్టాఫ్‌కు కోవిడ్'

**2 రోజులుగా నిలిచిపోయిన కోవిడ్ టెస్టులు**

**సికింద్రాబాద్ జనవరి 19 (ప్రజామంటలు):** కోవిడ్ పంజా విసురుతోంది. బన్సీలాల్ పేట డివిజన్ లోని ఐడీహెచ్ కాలనీ గాంధీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఒకేసారి ఐదురుగు హెల్త్ స్టాఫ్ కరోనా బారిన పడ్డారు. ఇందులో వైద్యాధికారి తో పాటు, ల్యాబ్ టెక్నిషియన్ , ఏఎన్ఎమ్, స్టాఫ్ నర్స్, ఆశా కార్యకర్త ఉన్నారు. అర్బన్ సెంటర్ లోని మరికొంత సిబ్బంది జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. వీరందరికి కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తే పాజిటివ్ బారిన పడిన హెల్త్ స్టాఫ్ సంఖ్య మరింత పెరగనుంది. ఐదుగురు ఒకే సారి కరోనా బారిన పడి హోం క్వారంటైన్ కే పరిమితం కావడంతో గత రెండు రోజులుగా సెంటర్లోని కోవిడ్ నిర్ధారణ పరీక్షలు నిలిచిపోయాయి. కోవిడ్ టెస్ట్ ల కోసం వచ్చే జనాలను సమీపంలోని బోయిగూడ అర్బన్ హెల్త్ సెంటర్కు పంపిస్తున్నారు. ఇన్ఫెక్ట్ కు గురైన వారు కోలుకుని రాగానే సెంటర్లో కోవిడ్ టెస్టులు పునరుద్ధరిస్తామని సిబ్బంది చెబుతున్నారు.



# బిజెపికి పట్టని మహిళా బిల్లు !



మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడున్నరేళ్లు గడిచాయి. అనేక హామీలు అమలుకు నోచుకోలేదు. కనీసం వాటి ప్రస్తావన కూడా చేయడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదు. కరోనా కష్టాల్లో ఉన్న ప్రజల సమస్యలను అయితే అసలు పట్టించుకోవడం లేదన్నది వేరే అంశం. ప్రధానంగా చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని మోడీ కానీ..బిజెపి నేతలు కానీ ఎక్కడా ప్రస్తావించడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చాక ఈ అంశం ప్రథమ ప్రాధాన్యం దక్కించుకుం టుందని అంతా భావించారు. ఆజాదీకి అమృత్ మహోత్సవ్ పేరిట 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లు జరుపుకుంటున్న వేళ..గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్యపై అటు ప్రతిపక్షాలు కానీ, ఇటు అధికారపక్షం కానీ ప్రస్తావించడం లేదు. ఐదు రాష్ట్రాల ఎన్నికల వేళ ఈ అంశం ఎక్కడా ప్రస్తావనకు కానరావడం లేదు. ఇకపోతే యూపి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంకా వాద్రా అభ్యర్థుల ఎంపికలో మహిళలకు పెద్దపీట వేశారు. విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు సీట్ల కేటాయింపు జరిపారు. ఈ సందర్భంలో అయినా మహిళల రిజర్వేషన్ల గురించి అధికార బిజెపి ఎక్కడా ప్రస్తావించలేదు. మహిళల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధి పట్ల ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నా ఈ అంశాన్ని ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఈనెల 31నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తరవాత ఫిబ్రవరి నుంచి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు విడతల వారీగా జరుగనున్నాయి. అయినా ఎక్కడా మహిళా రిజర్వేషన్ల గురించి అధికార పార్టీ ప్రస్తావించడం లేదు. దీంతో ఆ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. పార్లమెంటులో సంపూర్ణ మెజార్టీ ఉన్నా మహిళా బిల్లుకు మాత్రం మోక్షం దక్కక పోవడానికి చిత్తశుద్ధి లోపం తప్ప మరోటి కాదు. ఎన్నో బిల్లులను బుల్‌డోజ్ వ్యవహారంతో ముందుకు తీసుకుని వెళ్లిన బిజెపి... మహిళా బిల్లును గట్టెక్కించడంలో కనీసం ప్రస్తావన కూడా చేయడంలేదు. మోడీ అధికారంలోకి వచ్చి ఏడున్నరేళ్లు పూర్తయ్యాయి. ఓ మంచి కార్యం చేశామన్న భరోసా కల్పించలేకపోయారు. మొత్తంగా ఈ బిల్లు ఇక అటెక్కినట్లుగానే భావించాలా..లేక దీనిని గట్టెక్కిస్తా రా అన్నది బిజెపి మహిళా నేతలు చెప్పాలి. విపక్ష మహిళా నేతలు కూడా దీనిని గట్టిగా నిలదీయాలి. బిజెపి కూడా మహిళా బిల్లును తీసుకుని రాలేకపోయిందన్న చరిత్రను చూడబోతున్నాం. మహిళా బిల్లును ఆమోదించక పోవడం బిజెపి పాలకుల ఘోర వైఫల్యంగానే చూడాలి. ఎన్నో ఆదర్శాలు వల్లించిన మోడీ సర్కార్ ఈ విషయంలో ఘోర వైపల్యాన్ని ప్రదర్శించారు. మోడీ మనసులో మహిళా బిల్లుకు సంబంధించిన ఆలోచనలను వెల్లడి కావడం లేదు. దీంతో గత ఏడున్నరేళ్లుగా ఇది కోల్డ్ స్టోరేజిని దాటి రావడం లేదు. ప్రధాని నరేంద్రమోదీ దేశంలో సగం శాతం మంది మహిళలు కోరుకుంటున్న మహిళా బిల్లుపై స్పష్టం చేయడం లేదు. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా గత రెండు దశాబ్దాలుగా మహిళా బిల్లు మాత్రం గట్టెక్కలేకపోతోంది. లోక్‌సభలో సంపూర్ణ మెజార్టీ ఉన్నా మోడీ ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకుని వచ్చే ప్రయత్నం చేయడం లేదు. మోడీ ప్రభుత్వం పూర్తి మెజార్టీతో అధికారం చేపట్టినా మహిళా బిల్లుకు అతీగతీ లేదు. నిజానికి పార్లమెంటులో ప్రతిపక్షాలకు సమస్యలను ప్రస్తావించే అవకాశం రావడం లేదు. గత శీతాకా సమావేశాలు కూడా ఎలాంటి సమస్యలపైనా చర్చించ కుండానే ముగిసాయి. విపక్షాలు కూడా గందరగోళం ద్వారా ప్రతిష్ట పెంచుకోవాలన్న లక్ష్యంతో కేవలం పార్లమెంటు లో గొడవలతో సమయాన్ని వృధా చేస్తున్నాయి. ఎన్నో అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా భారతీయ మహిళలు తమనుతాము నిరూపించుకుంటూనే ఉన్నారు. కానీ చట్టసభల్లో ప్రవేశించేందుకు అవసరమైన రిజర్వేషన్లపై మాత్రం పోరాడ లేకపోతున్నారు. పురుషాధిక్య చట్టసభల్లో వారు తమ గళాన్ని వినిపించే అవకాశాలన్నీ కోల్పోతున్నారు. సమాజంలో గృహిణిగా, ఉద్యోగిగా, సంస్థలకు అధిపతులుగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉన్నా రాజకీయంగా మాత్రం ఇంకా రాటుదేలాల్సి ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అంటే ప్రవచిస్తున్న నేతలు రిజర్వేషన్లు తెస్తే ఎక్కడ తమ సీట్లకు ఎసరు వస్తుందో అన్న కుత్సిత బుద్ధితో మహిళా బిల్లుకు మోకాలడ్డుతున్నారు. సమానత్వమే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడం లో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మ స్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫల మయ్యిందనడం లో సదేహం లేదు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వివక్షలపై స్పందించడం లేదు. మహిళల రిజర్వేషన్లపై ముందుకు సాగుతామన్న ఆకాంక్ష అలాగే ఉండిపోయింది. పాలనలో వారికి భాగస్వామ్యం కల్పించకుండా వారిని అణగదొక్కే కుట్రల్లో బిజెపి ముందున్నదనే చెప్పాలి. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగదొక్కుతున్నారు. ఇలా వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారు అవుతున్నారు. గతంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ మహిళా బిల్లును గట్టెక్కించాలని కోరినా .. తదుపరి కాలంలో పెద్దగా ఆమె కూడా పెద్దగా పట్టించుకోలేదు. ప్రధాని మోడీ మన్‌కీ బాత్‌లో ఎందుకనో మహిళల గురించి ప్రస్తావించడం లేదు. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయగలమనే లక్ష్యాన్ని ప్రకటించడం లేదు. చట్టసభల్లో మూడోవంతు రిజర్వేషన్లు ఎవరి దయాధర్మంగానో కాకుండా హుక్కుగా, సగౌరవంగా లభించాల్సి ఉంది. మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించినప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడు తుంది. ఈ క్రమంలో రానున్న పార్లమెంట్ సమావేశాల్లో అయినా ఈ బిల్లుపై చర్చిస్తే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# "నిజమైన ఆభరణం"

అవంతీపురాన్ని రణధీరుడు పాలిస్తున్న రోజుల్లో , నందకుడు తన విద్యా పాటవాలను ప్రదర్శించి ఆయన అభిమానానికి పాత్రుడయ్యాడు.
రాజు కోరికపై నందకుడు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసుకుని, అనతికాలంలోనే మంచి కీర్తి గడించాడు. ఎంత దూరం నుంచి తమ పిల్లలను తీసుకువచ్చి గురుకుల పాఠశాల చేర్పించేవారు తల్లిదండ్రులు.

అలా చేరిన వారిలో ఒకే రీతిగా విద్యనభ్యసించి గురువు గారు పెట్టిన ప్రతి పరీక్షలోనూ ప్రథములుగా వచ్చిన ముగ్గురు విద్యార్థులను చూసి నందకుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. కొంచెం కూడా తేడా లేకుండా వారు చూపిస్తున్న ప్రతిభాపాటవాలకు అబ్బురపడ్డాడు. కాని వారి వారి మనస్తత్వాలలో తేడా ఉన్నట్లు గమనించాడు.

వారిని పిలిచి ఇలా అన్నాడు "గురువుకు శిష్యులందరిపైనా ఒకే విధమైన అభిమానం, సమదృష్టి ఉంటుంది. మీరు ఒక ఆరు మాసాల పాటు విదేశాల్లో మీ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి



సరిగ్గా నేను చెప్పిన రోజునాటికి ఇక్కడికి చేరుకోండి.నేను మీకు విద్య గరపడంలో ఎంతవరకు కృతకృత్యుడు అయ్యానో తెలుసుకునే అవకాశం కలుగుతుంది."

"అలాగే గురువర్యా" అని వారు ముగ్గురు ఆయన వద్ద సెలవు తీసుకున్నారు . ఆరు నెలల అనంతరం తిరిగి మిత్రులు ముగ్గురూ గురువుగారు చెప్పిన రోజున గురువుగారి దర్శనం కోసం గురుకులానికి వచ్చారు. మొదటి వాడు విక్రముడు మెడలో తాడుతో కట్టిన ఒక వాడిపోయిన ఆకుతో, చేతిలో ఒక లేఖతో నిరాడంబరంగా వచ్చాడు. తన అనంతరం వచ్చిన మిత్రులను ఆప్యాయంగా పలకరించాడు.

రెండోవాడు ప్రసేనుడు చేతిలో ఒక లేఖ తో ఉన్నాడు. మూడవవాడు అభినందనుడు రావడమే ఆర్భాటంగా రథంలో వచ్చాడు. అతని వెనుక అనేక బహుమతులు పట్టుకుని ఇద్దరు సైనికులు ఉన్నారు. గురుకులంలోని శిష్యగణం అంతా అభినందనుడి చుట్టూ చేరి సంభ్రమాశ్చర్యాలతో చూడసాగారు.

శిష్యులు ముగ్గురు అన్నట్టుగానే వచ్చారని తెలుసుకుని నందకుడు బయటకు వచ్చాడు. వారు ముగ్గురు గురువుకు అభివాదం చేసి "గురువర్యా. వివిధ దేశాలలో నా ప్రతిభకు నేను పొందిన బహుమతులు" అని సగర్వంగా మిగిలిన ఇద్దరు మిత్రుల కేసి గర్వంగా చూశాడు అభినందనుడు.

ఆశ్రమ శిష్యగణం కొట్టిన చప్పట్లతో ఆ ప్రదేశం మారుమ్రోగిపోయింది. అనంతరం నందకుడు మోకాళ్లపై మోకరిల్లి తన చేతిలోని లేఖను గురువుకు అందించాడు ప్రసేనుడు. పొరుగు రాజ్యం లో చూపిన ప్రతిభకు ఆ దేశపురాజు ప్రసేనుడిని తమ సేనాధిపతిగా నియమించిన నియామక పత్రం అది.

అభినందనుని వైపు ప్రసేనుడు మరింత విజయగర్వంతో చూసిన చూపుకు తనలో తాను నవ్వుకున్నాడు నందకుడు. అనంతరం నందకునికి సాష్టాంగ ప్రణామం చేసి తన చేతిలోని లేఖను గురువు అందించాడు విక్రముడు. అది చదివిన నందకుడు విక్రముని ఆప్యాయంగా కౌగిలించుకుని అందరి విద్యార్థులతో ఇలా అన్నాడు.

" చూసారా విద్యార్థులారా! ఈ ముగ్గురు విద్యార్థులు నా వద్ద సమానంగా చదువు నేర్చిన వారే. అయితే అభినందనుడు విజయ గర్వంతో తన సంపదను ప్రదర్శించాడు. ప్రసేనుడు పొరుగు రాజ్యం లో సేనాధిపతిగా నియమింపబడిన లేఖ తీసుకు వచ్చాడు.

మరి విక్రముడు వినయంతో సాధించిన విజయం ఏమిటో తెలుసా? మగధ దేశపు రాజు మనసు గెలిచాడు అంటే ఆ రాజ్యంలో ప్రజ్ఞ పాటవ ప్రదర్శనలో ప్రథముడైన వారికి తన అంతఃపురంలోని ఆలివ్ చెట్టు ఆకు తో సత్కరించడం ఆ దేశంలో అత్యున్నత గౌరవం. అతని వివాహానికి తరలి రమ్మని నాకు పంపిన ఆహ్వాన పత్రిక ఇది.

ఈ ముగ్గురిలోను ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి అనే వినయంతో మొదటి స్థానంలో నిలబడినవాడు విక్రముడు. ఒకేవిధంగావిద్య అభ్యసించినా ప్రదర్శించిన తేడాల వలన ఉన్నత స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు మీరు ఈ ముగ్గురిని అభినందించండి" అన్న గురువుగారి మాటలతో విద్యార్థులందరూ వారి ముగ్గురిని అభినందిస్తూ ఉంటే అయినవారికి ప్రసేనుడు విక్రముడు తమ తప్పు తెలుసుకుని తల దించుకున్నారు.

–కొత్తపల్లి ఉదయబాబు.సికింద్రాబాద్.

# శాంతి కాముకుడు సరిహద్దు గాంధీ

## జనవరి 20– భారత రత్న ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ వర్ధంతి

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్.... ఈ పేరును ఈ తరానికి చెందిన చాలా మంది విని ఉండక పోవచ్చు. కాని సరిహద్దు గాంధీ అంటే కొంతమందికి అయినా గుర్తుకు రావచ్చు. పాకిస్థాన్‌లోని పంఖ్తూన్ రాష్ట్రంలో ఒక పఠాన్‌గా జన్మించి, జాతిపిత గాంధీ అహింసా మార్గంలో అడుగులు వేసి బ్రిటీష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన స్వాతంత్ర్య సమరయోధుడు సరిహద్దు గాంధీ.

ఆయుధం పట్టుకొని యుద్ధం చేసే పఠాన్ కన్నా అహింసా మార్గమే ఆయుధంగా ధరించిన పఠాన్ ప్రమాద కరమైన వ్యక్తి అని బ్రిటీష్ పాలకులతో అనిపించుకున్న గొప్ప ధీరుడు. 'నేను ఎట్టి పరిస్థితుల్లో అహింసామార్గాన్ని వీడను. పగ, ప్రతీకారం జోలికి వెళ్లను. నన్ను అణచివేసిన, హింసించిన వ్యక్తులను కూడా క్షమిస్తాను' అన్న ప్రతిజ్ఞతతో 'కుదాయ్ కిద్మత్ గర్' పేరిట భారత స్వాతంత్ర్య పోరాటానికి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన శాంతికాముకుడు సరిహద్దు గాంధీ.

బాద్షా ఖాన్ గా సరిహద్దు గాంధీ గా పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారమును పొందిన తొలి భారతీయేతరుడు. "ఎర్రచొక్కాల ఉద్యమం" ప్రారంభించిన ప్రముఖుడు. ఇతని అనుచరులను "ఖుదాయీ ఖిద్మత్‌గార్" (భగవత్సేవకులు) అని పిలిచేవారు. ఇతను పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు.

అబ్దుల్ గఫర్ ఖాన్ భారతదేశంలో బ్రిటిష్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన పష్టున్ స్వాతంత్ర్య కార్యకర్త. 'బచా ఖాన్' గా ప్రసిద్ధి చెందిన అతను మహాత్మా గాంధీకి చాలా సన్నిహితుడు మరియు మిత్రుడు, అయన భారతదేశంలో సరిహద్దు గాంధీగా, పాకిస్తాన్లో బచా ఖాన్ గా సుపరిచితులు. జనవరి 30, 1948 న మహాత్మా గాంధీ హత్యకు 40 సంవత్సరాల తరువాత అతను జనవరి 20, 1988 న మరణించాడు. ఇస్లాం యొక్క గొప్ప అహింసా సైనికుడు'. 'వేలాది అహింసా పఠాన్‌ల విధేయతను పొందిన గొప్ప జాతీయవాద నాయకుడు.

అబ్దుల్ గఫర్ ఖాన్ 1890 ఫిబ్రవరి 6 న నాటి అవిభక్త భారత దేశంలోని, నేటి పాకిస్తాన్లో ఉన్న వాయువ్య సరిహద్దు నగరమైన ఉత్మాన్జైలో జన్మించాడు. 1910 లో, 20 సంవత్సరాల వయస్సులో, బెచే ఉట్మాన్జైలోని ఒక మసీదులో ఒక పాఠశాలను స్థాపించాడు. 1921 లో 'అంజుమాన్–ఇ ఇస్లా–ఇ ఆఫ్ఘనియా' (ఆఫ్ఘన్ రిఫార్మ్ సొసైటీ), మరియు 1927 లో యువ ఉద్యమమైన 'పాక్తున్ జిర్గా' స్థాపించాడు. మే 1928 లో, బచా ఖాన్ తీర్థయాత్ర నుండి మక్కాకు తిరిగి వచ్చిన తరువాత , అతను పాష్టో భాషలో నెలవారీ రాజకీయ పత్రిక 'పాక్తున్' (పాష్తున్) ను స్థాపించాడు. భారత స్వాతంత్ర్యం కోసం ఖాన్, ఐక్య, లౌకిక, స్వతంత్ర దేశం యొక్క లక్ష్యాన్ని సాధించగల ఏకైక స్థిరమైన మార్గం గాంధీ 'సత్యాగ్రహం' సూత్రాలను గట్టిగా అవలంబించడం ద్వారా మాత్రమే అని నిర్ధారణకు వచ్చాడు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంది, అతను 1920 లలో 'ఖుదై ఖిద్మత్గర్' (దేవుని సేవకులు) ను స్థాపించాడు.

1928 లో ఖాన్ మొట్టమొదటి సారిగా మహాత్మా గాంధీని కలుసుకున్నాడు. భారత కాంగ్రెస్ పార్టీతో సంబంధం కలిగి ఉన్నాడు. అతి త్వరలో ఆయన గాంధీకి అత్యంత సన్నిహితుడు అయ్యాడు. వారు



స్వతంత్ర, అవిభక్త, లౌకిక... హిందువులు, ముస్లింలు కలిసి శాంతితో జీవించే భారతదేశం గురించి కలలు కన్నారు. 1931 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వారించినా, "నేను ఒక సాధారణ సైనికుడిని మరియు ఖుదై ఖిద్మత్గర్, మరియు నేను మాత్రమే సేవ చేయాలను కుంటున్నాను" అని చెప్పి గౌరవాన్ని తిరస్కరించారు. అతను చాలాకాలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు.

భారత భూభాగంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా మహాత్మా గాంధీ పోరాడుతుండగా, అప్పటి వాయువ్య సరిహద్దు ప్రావిన్స్ అని పిలువబడే ఇప్పుడు ఆఫ్ఘనిస్తాన్లో భాగమైన ఆ దేశంలోని వాయువ్య ప్రాంతంలో లక్ష మందిని తుపాకులు వాడమని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాత్మకంగా పోరాడటానికి ప్రతిజ్ఞ చేయమని ఒప్పించాడు. అతను ఈ సైన్యాన్ని అల్లాహ్ సేవకులు ఖుదై ఖిద్మత్గర్ అని పిలిచాడు. లక్ష మంది ముస్లింలు అతని "ఖుదై ఖిద్మత్గర్" లేదా "అల్లాహ్ యొక్క సర్వర్లు" ఉద్యమంలో చేరారు. మహాత్మా గాంధీ తత్వాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఖాన్ వారికి ఒప్పించాడు.
బ్రిటీష్ పాలన ముగిసిన తరువాత భారతదేశాన్ని విభజించ కూడదని డిమాండ్ చేయడం ద్వారా, ఖాన్ ముస్లింలలో చాలా మంది శత్రువుగా మారాడు. తన ప్రజల హక్కుల కోసం నిరంతరం ఆయుధాలు ఎత్తకుండా నిరంతరం కష్టపడ్డాడు. గాంధీ మాదిరిగానే, గఫర్ ఖాన్ తన ప్రజల అభ్యున్నతి స్వాతంత్ర్య సాదనే అవసరమైన నిజాయితీగా నమ్మాడు. ఖాన్ ప్రావిన్స్లో పాఠశాలలను తెరిచాడు, మహిళలను సమాజంలో ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చాడు మరియు తన అహింసా సైనికులను రోజుకు కనీసం రెండు గంటల సామాజిక పని చేయమని ప్రతిజ్ఞ చేయమని ప్రోత్సహించాడు.

భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన భారత రాజకీయ నాయకులతో కలసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నాడు. భారతదేశ రాజకీయనాయకులతో మరీ ముఖ్యంగా గాంధీ నెహ్రూ, కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతపు ముస్లింలీడర్లు, ఇతను ముస్లింల ద్రోహి అని 1946 లో హత్యా ప్రయత్నం చేసారు.

మొదటి నుంచి దేశ విభజనను వ్యతిరేకిస్తూ వచ్చిన ఖాన్ చివరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకే వదిలేశారు. ఆ సమావేశం అత్యధిక మెజారిటీతో దేశ విభజన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ సమావేశంలో గఫర్ ఖాన్‌తో పాటు మహాత్మాగాంధీ, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్‌లు పాల్గొనలేదు. 'మీకు అండగా నిలబడ్డాం. మీతో పాటు పఠాన్లు దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. చివరకు మీరు మమ్మల్ని నక్కల పాలు చేశారు' అని సీడబ్ల్యూసీను ఉద్దేశించి ఖాన్ వ్యాఖ్యానించాడట.
అల్లర్లు, హింసతో ఏమీ సాధించలేమని, శాంతి, సౌభ్రాతృత్వాలతో సంపాదించింది. శాశ్వతంగా మిగిలిపోతుందని పిలుపునిచ్చాడు. ఇటు బ్రిటీష్ ఇండియాలో, అటూ పాకిస్థాన్‌లో 27 ఏళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించిన సరిహద్దు గాంధీ అఫ్గానిస్థాన్‌లోని కాబూల్ నగరానికి వెళ్లి ప్రవాస జీవితం గడిపాడు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గఫర్ ఖాన్ భారత్‌కు వచ్చారు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీకి వచ్చి అంతర్జాతీయ అవగాహన కింద ఇచ్చే 'జవహర్ లాల్ నెహ్రూ అవార్డు' అందుకున్నాడు.

పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ 'మీరు బుద్ధుడిని మరచిపోయినట్లుగానే గాంధీని మరచిపోతున్నారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తుది శ్వాస విడిచేంత వరకు నమ్ముకున్న సిద్ధాంతానికే కట్టుబడి జీవించిన గఫర్ ఖాన్ పాకిస్థాన్‌లోని పెషావర్‌లో 1988, జనవరి 20వ తేదీన ఆయన మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# కంది రైతులకు అందని అధికారుల అండ

## ఏటా పంట పండిస్తున్నా దక్కని గిట్టుబాటు ధరలు

రంగారెడ్డి,జనవరి19: ప్రభుత్వం ఎన్ని రాకాలుగా ఆదేశాలు ఇచ్చినా, హెచ్చరికలు చేసినా కందిరైతులకు కష్టాలు తప్పడం లేదు. మొన్నటి వరకు పత్తి, సోయాబీన్ విషయంలో ఇబ్బందులు పడ్డ రైతులు ఇప్పుడు కంది పండించి ఇక్కట్లుపడుతున్నారు. పత్తికి ప్రత్యామ్నాయంగా కంది వేయాలనే ప్రభుత్వ సూచనతో సాగు చేసి నష్టపోయామని వాపోతున్నారు.మద్దతు ధర దొరకక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు వర్తకులు మార్కెట్లో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కందులు, వేరుసెనగ కొనడానికి వెనుకంజ వేశారు. చివరకు మార్కెట్ అధికారి సూచన మేరకు పాటలు ప్రారంభించారు. ప్రభుత్వ సంస్థకు మద్దతు ధరకే విక్రయించాలనుకునే రైతులు వేచి ఉండవచ్చునని, తమ ఇష్టం మేరకు ప్రైవేటు వ్యాపారస్తులకు విక్రయించుకోవచ్చునని అధికారులు ప్రకటించడంతో కొందరు విక్రయించారు. పరోక్షంగా ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సహించి గిట్టుబాటు ధరలు రాకుండా చేస్తున్నారని మండిపడుతున్నారు. వివిధ మార్కెట్లలో ఇదేతంతు సాగుతోంది. మార్కెట్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థకు సరకును విక్రయించేందుకు పడిగాపులు పడుతున్నారు. వెంటవెంటనే కొనుగోళ్లు జరగక, అధికారుల తీరుతో తీవ్రమైన వేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం ప్రతి గింజ కొంటుందని ప్రకటించినా, అందుకు భిన్నంగా మార్కెట్లో పరిస్థితి ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రయ,విక్రయాలు సజావుగా సాగాలంటే, రైతులు సంయమనం పాటించాలని అంటున్నారు. మద్దతు ధరతో కొనుగోళ్లు జరగాలని కోరుతున్నామని, జరుగుతాయో లేదో చెప్పలేమన్నారు. మార్కెట్లో నిలిచి ఉన్న కందుల కొనుగోలుకు చర్యలు తీసుకుంటా మన్నారు. కంది దిగుబడులు గణనీయంగా పెరిగినా తీరా అమ్మకానికి పంట తీసుకొచ్చిన రైతులను వ్యవసాయ మార్కెట్‌లో ఎఫ్‌సీఐ కొనుగోలు కేంద్రం అధికారులు తేమసాకు చూపి నాణ్యత ప్రమాణాల పేరిట



తిరకాసు పెడుతు న్నారు. చిల్లరకాంటా వ్యాపారులు, ప్రైవేట్ ట్రేడర్లతో మొన్నటి వరకు మార్క్‌ఫెడ్, ఇప్పుడు ఎఫ్‌సీఐ అధికారులు కుమ్మక్కై అసలైన రైతుల పంట కొనుగోళ్లకు మడతపేచీ పెడుతున్నారు. మార్కెట్‌కు కంది ఉత్పత్తులను రైతులు విరివిగా తెస్తుండటంతో కొందరు వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ మద్దతు ధరకంటే తక్కువకు కొనుగోలు చేసి తిరిగి అవే కందులను రైతు పేరిట ఎఫ్‌సీఐకి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వరంగ సంస్థ కొనుగోలుకు నిరాకరించిన కందులకు వ్యాపారులు మరింత ధర తగ్గిస్తున్నారు. సీజన్‌లో వచ్చిన కంది ఉత్పత్తులను తేమ శాతానికి అనుగుణంగా కొనుగోలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ వ్యవసాయ మార్కెట్‌లో ఆచరణలోఎక్కడా కనిపించడం లేదు.

# ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత కెసిఆర్‌ది

## గతంలో శిలాఫలకాలు వేసి మరచిన పాలకులు

## కాళేశ్వరంతో తీరనున్న కష్టాలు :మంత్రి

ఆదిలాబాద్,జనవరి19( : సాగునీటి ప్రాజెక్టులపై కేసీఆర్‌కు ఉన్న అవగాహనతో పాటు ఆయన రైతాంగం కోసం చేపడుతున్న కార్యక్రమాలు భవిష్యత్ దార్శనికతకు నిదర్శనమని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతలు గోదావరికి మహర్దశ ఇవ్వనున్నాయని అన్నారు. ఈ పనులను కేంద్ర జలసంఘం అభినందించిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ చూపి భారీగా నిధులు ఖర్చుపెట్టి రైతాంగానికి సాగునీరు అందించిన తీరు గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అనేక విధాలుగా ఇప్పుడు ప్రయోజనాలు వస్తున్నాయని అన్నారు. ఎస్సారెస్పీ పురుజ్జీవ పథకం తెలంగాణ చరిత్రలో మైలురాయి వంటిదని మంత్రి అన్నారు. ఈ పథకంతో తెలంగాణ ఉత్తర ప్రాంతానికి ఎంతో మేలు జరగగలదని శుక్రవారం నాడిక్కడ అన్నారు. సీమాంధ్ర పాలకుల నిర్లక్ష్యంతో అనేక ప్రాజెక్టులకు వేసిన శంకుస్థాపన శిలాఫలకాలు సమాధి రాళ్లుగా మారితే... వాటన్నింటినీ పునరుద్ధరించి కోట్లాది రూపాయలు వెచ్చించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతులకు సాగునీరు అందించారని కొనియాడారు. మంచిర్యాల జిల్లాలో గొల్లవాగు ప్రాజెక్టుకు తెలంగాణ ఏర్పడక ముందు రెండు వేల ఎకరాలకు మాత్రమే నీరివ్వగా..తెలంగాణ ఏర్పాటు అనంతరం అదనంగా 4 వేల ఎకరాలకు నీరు అందించారని చెప్పారు.
ర్యాలీవాగు ప్రాజెక్టు కింద గతంలో వెయ్యి ఎకరాలకు మాత్రమే నీరు అందగా... ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తి చేసి అదనంగా 1428 ఎకరాలకు నీరు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని అన్నారు. నీల్వాయి ప్రాజెక్టు, వడ్డివాగుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అదనంగా ఖర్చు చేసి నీరు అందించారని చెప్పారు. కుమ్రంభీం ప్రాజెక్టు కింద అదనంగా 9,500 ఎకరాలు, మత్తడివాగు కింద 6,900 ఎకరాలకు నీరందించినట్లు వివరించారు. కింద 9,500 ఎకరాలు, పాల్వాయి ప్రాజెక్టు కింద 5450 ఎకరాలు, గడ్డెన్నవాగు కింద 3వేల ఎకరాలు, సాత్నాల ప్రాజెక్టు కింద 6వేల ఎకరాలు, స్వర్ణ ప్రాజెక్టు కింద 2,500 ఎకరాల అదనపు ఆయకట్టు సేద్యంలోకి రావడానికి ప్రభుత్వం చేసిన కృషి ప్రత్యక్షంగా నిపిస్తోందన్నారు. అలాగే పెనుగంగా, సదర్‌మాట్, స్వర్ణ నదులపై చెక్‌డ్యాములు నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు. తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు.

# పోడు పట్టాలు.. 12శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవ్వలేదని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో భాజపా ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ సమావేశం జరగగా... బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్టీల భూ సమస్యలపై పోరాడినందుకు నల్లగొండ జిల్లా గుర్రంపోడులో ఎస్టీ మోర్చా నేతలపై రాష్ట్ర ప్రభుత్వం లాఠీచార్జి చేసిందని గుర్తు చేశారు. బిజెపితోనే గిరిజనులకు మేలు జరుగుతుందిన, బిజెపి అధికారంలోకి వస్తేనే అది సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో 12ఎస్టీ




నియోజకవర్గాల్లో భాజపా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ 12 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడిం చారు. రాష్ట్రంలోని 12 ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే ఎన్నికల్లో ఆయా స్థానాల్లో భాజపా విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై సమావే శంలో చర్చించారు. ఎన్నికల నాడే సీఎం కేసీఆర్‌కు పోడు భూముల సమస్యలు గుర్తుకు వస్తాయన్నారు. నాగార్జునసాగర్ ఎన్నికలు, హుజూర్‌నగర్ ఎన్నికలప్పుడు.. పట్టాలిస్తానని చెప్పారు. 12శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న ముఖ్యమంత్రి ఇంకా ఇవ్వలేదు. పోడుభూములకు పట్టాలు ఇస్తానని చెప్పి సీఎం విస్మరించారని అన్నారు. ముఖ్యమంత్రికి ఓ విధివిధానం లేదు. రాష్ట్రంలో తెరాసకు భాజపానే ప్రత్యామ్నాయని బండి సంజయ్ పునరుద్ఘాటించారు. జాతీయ నాయకత్వం రాష్ట్ర పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, మాజీమంత్రి రవీంద్రనాయక్, చాడ సురేష్ రెడ్డి, హుస్సేన్ నాయక్, ఎస్టీ నియోజకవర్గాల ఇంఛార్జీలు పాల్గొన్నారు.

### యూపీలో అఖిలేశ్‌కు బీజేపీ

# రివర్స్ కౌంటర్

**కమలదళంలోకి ములాయం చిన్న కోడలు అపర్ణాయాదవ్**

**యూపీ బీజేపీ నేతల సమక్షంలో పార్టీలో చేరిన అపర్ణ**



**న్యూఢిల్లీ,జనవరి19:** అయిదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దేశంలో రాజకీయ వాతావరణం వేడెక్కగా...ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతు న్నాయి. యూపీ ఎన్నికల వేళ ములాయం కుటుంబానికి భారీ షాక్ తగిలింది. ములాయం చిన్న కోడలు అపర్ణా యాదవ్ బుధవారం బీజేపీలో చేరారు. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో యూపీ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య, యూపీ బీజేపీ చీఫ్ స్వతంత్రదేవ్ సింగ్ సమక్షంలో అపర్ణ కమలదళంలో చేరారు. మౌర్య, స్వతంత్రదేశ్ ఆమెకు సభ్యత్వమిచ్చి, కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిజానికి అపర్ణ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో పార్టీలో చేరాల్సి ఉన్నా అది కుదరలేదు.కొన్నేళ్లుగా అపర్ణాతో టచ్‌లో ఉన్న బీజేపీ.. అపర్ణాను పార్టీలో చేర్చుకొని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌కు దిమ్మతిరిగే షాకిచ్చింది. ముగ్గురు ఓబీసీ మంత్రులు, ఏడుగురు ఎమ్మెల్యేలను చేర్చుకొని ఊపుమీదున్న సమాజ్‌వాదీ పార్టీకి బీజేపీ రివర్స్ పంచ్ ఇచ్చింది. కాగా సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్ రెండో భార్య సాధనా గుప్తా కొడుకైన ప్రతీక్ యాదవ్ భార్య అపర్ణా యాదవ్. ములాయం సింగ్ యాదవ్ కోడలు అపర్ణా యాదవ్ బీజేపీలో చేరడంతో యూపిలో సమీకరణలు మారగలవని, ములాయం కుటుంబం తమకు అనుకూలంగా ఉ ందని బిజెపి ప్రచారం చేసుకునే వీలు కలిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు స్వతంత్ర దేవ్ సింగ్, డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపర్ణా యాదవ్ మాట్లాడుతూ.. తాను ముందు నుంచి బీజేపీభావజాలానికి ప్రభావితురాలినని పేర్కొన్నారు. ప్రధాని మోడీ, సీఎం యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య సహా ఆఫీస్ బేరర్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు యాదవ్. నా సామర్థ్యం ప్రకారం ఏ పని ఇచ్చినా చేసినా చేస్తాను అంటూ పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య మాట్లాడుతూ.. అఖిలేష్ యాదవ్ తన సొంత ఇంట్లో విఫలయ్యారని విమర్శించారు. ఇంతకు మించి ఏమీ చెప్పదలచుకోలేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ మా పథకాలన్నింటిని క్రెడిట్‌గా తీసుకునేందుకు ప్రయత్నించిందని అన్నారు. అభివృద్ధి చేశానని అఖిలేష్ యాదవ్ అన్నారు. వాళ్లు ఇంత డెవలప్ చేసి ఉంటే.. వాళ్లకు సేఫ్ సీటు దొరక్క ఇంత సమయం ఎందుకు పడుతోందంటూ ప్రశ్నిచారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కూడా ఇంత సమయం తీసుకుంటున్నారని ప్రశ్నించారు. స్వామి ప్రసాద్ మౌర్య సహా డజనుకు పైగా ఎమ్మెల్యేలు బీజేపీని వీడి సమాజ్‌వాదీ పార్టీలో చేరిన తర్వాత బీజేపీకి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు. ములాయం కుటుంబంలో ఇప్పుడు బీజేపీ చీలిక తెచ్చింది. ప్రధాని మోదీ, సీఎం యోగి ఆదిత్యనాథ్‌ల వ్యవహారశైలికి ప్రభావితమై చాలా మంది బీజేపీలో చేరాలనుకుంటున్నారని యూపీ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య అన్నారు. ఈ క్రమంలో అపర్ణా యాదవ్ కూడా బీజేపీలో చేరారు. అపర్ణా యాదవ్ 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై లక్నో కాంట్ నుంచి పోటీ చేశారు. అయితే ఆమె బీజేపీ అభ్యర్థి రీటా బహుగుణ జోషి చేతిలో ఓడిపోయారు.

# దేశంలోనే తొలి గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్ స్టేషన్

**హైదరాబాద్‌లోని రాయదుర్గంలో ఏర్పాటు చేయనున్న టీఎస్‌ట్రాన్స్‌కో**

హైదరాబాద్,జనవరి19: హైదరాబాద్‌లోని రాయదుర్గంలో తెలంగాణ స్టేట్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (టీఎస్‌ట్రాన్స్‌కో) ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి గ్యాస్ ఇన్సులేటెడ్ 400 కేవీ సబ్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు త్వరలో ప్రారంభించనున్నారు. హైదరాబాద్ వంటి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరానికి పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అభివృద్ధి చేస్తున్న విద్యుత్ నెట్‌వర్క్‌లో భాగంగా ఈ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, టీఎస్‌ట్రాన్స్‌కో, టీఎస్ జెన్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్‌రావు, టీఎస్ ఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రఘుమారెడ్డి, ఇతర అధికారులు కొత్త సబ్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ వాసుల 30-40 ఏళ్ల అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తోందన్నారు.

గృహ, వాణిజ్య మరియు పారిశ్రామిక రంగాలకు ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందిస్తుందన్నారు. దీని ప్రకారం టీఎస్‌ట్రాన్స్‌కో ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి 400 కేవీ, 220 కేవీ, 133 కేవీ మరియు 33 కేవీ సబ్ స్టేషన్లను అభివృద్ధి చేస్తోందన ఆయన వెల్లడించారు.అధికారులు రాయదుర్గంలో ఒకే ప్రాంగణంలో 400 కేవీ, 220 కేవీ, 133 కేవీ మరియు 33 కేవీ మొత్తం నాలుగు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ప్రాజెక్టుకు 100 ఎకరాల భూమి అవసరమై ఉండగా.. మోనోపోల్స్ మరియు మూడు కిలోమీటర్ల భూగర్భ కేబుల్ నెట్‌వర్క్‌ను విస్తృతంగా ఉపయోగించి ఐదు ఎకరాల్లో ఈ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడంలో టీఎస్ ట్రాన్స్‌కో విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు.గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్-స్టేషన్లు సెమీ-ఇండోర్ మరియు తక్కువ భూమి అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి మరియు ఇతర అంతరాయాలు ఉన్నప్పటికీ, సబ్ స్టేషన్ పూర్తయిందని, అంతేకాకుండా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందన్నారు. 1,400 కోట్ల వ్యయంతో దీనిని అభివృద్ధి చేశామని, హైదరాబాద్ నగరానికి మరో 2,000 మెగావాట్ల విద్యుత్‌ను సరఫరా చేసేందుకు సన్నద్ధమయ్యామని చెప్పారు.

### ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన

# కవిత

మొదటిపేజీ తరువాయి..

కవితతో పాటు కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి ప్రొటెం చైర్మన్ హసన్ జాఫ్రి వారితో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ ఛాంబర్ లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీలు కవిత,దామోదర్ రెడ్డి లకు మంత్రి



మండలి రూల్స్ బుక్స్,ఐడి కార్డు అందజేశారు. అనంతరం పుష్పగుచ్చమ్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, మంత్రి సత్యవతి రాథోడ్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కవిత ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కల్వకుంట్ల కవిత తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ..నా అభ్యర్థిత్వంపై ఎనలేని విశ్వాసం ప్రదర్శించి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిపించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసాను. గొప్ప అవకాశం కల్పించిన టీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు. పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా పని చేస్తానని తెలిపారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా నాపై, నా అభ్యర్థిత్వంపై ఎనలేని విశ్వాసం ప్రదర్శించిన స్థానిక సంస్థల ప్రతినిధులకు కూడా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే కరోనా కారణంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ రాజేశ్వర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు కవిత తెలిపారు.

# గోవా అసెంబ్లీ సీఎం అభ్యర్థిగా అమిత్ పాలేకర్

**ప్రకటించిన ఆప్ అధినేత కేజ్రీవాల్**

పనాజి,జనవరి19: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ ఆమ్‌ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఇప్పటికే పంజాబ్, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించారు ఆ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్..గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ సీఎం అభ్యర్థిగా అమిత్ పాలేకర్ పేరును ప్రకటించారు.. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో 40 సీట్లు ఉన్న గోవాలో ఏకంగా 39 స్థానాల నుంచి అభ్యర్థులను నిలబెట్టి.. ప్రతిష్టాత్మకంగా ప్రచారం నిర్వహించినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది ఆమ్ ఆద్మీ పార్టీ.కానీ, ఈసారి మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది.. అయితే, గోవా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ మధ్యే పోటీ ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి చిదంబరం తాజాగా వ్యాఖ్యానించారు.. ఆప్, తృణమూల్ కాంగ్రెస్.. బీజేపీయేతర ఓట్లను మాత్రమే ప్రభావితం చేస్తాయని తెలిపారు.. గోవాలో పాలన మార్పును కోరుకునేవారు పదేళ్ల బీజేపీ దుష్టపాలన తర్వాత కాంగ్రెస్‌కు ఓటేస్తారని పాలన కొనసాగాలని కోరుకునే వారు బీజేపీకి ఓటేస్తారని చిదంబరం వరుస ట్వీట్‌లలో పేర్కొన్నారు. అయితే, చిదంబరంపై ఎదురుదాడికి దిగారు కేజ్రీవాల్.. మరోవైపు గోవాలోని కోర్టాలిమ్ గ్రామంలో ఇటీవలే ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఆప్‌కి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న కేజ్రీవాల్.. కోర్టాలిమ్‌లో ఓటర్లతో సంభాషిస్తూ కనిపించారు. కాగా, గోవాలో ఫిబ్రవరి 14న ఎన్నికలు జరగనుండగా.. మార్చి 10న ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇప్పటికే పంజాబ్‌లో మాన్‌ను సిఎం అబ్యర్థిగా ప్రకటించగా సామాజిక సేవకుడు అమిత్ పాలేకర్‌ను గోవా సిఎం అభ్యర్థిగా ప్రకటించారు. ప్రజలు ఆప్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావిస్తున్న అయిదు రాష్ట్రాల ఎన్నికలు దేశంలో పొలిటికల్ హీట్ పెంచుతున్నాయి. ఈ క్రమంలో గోవా, పంజాబ్ రాష్ట్రాల్లో పట్టు సాధించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా గోవా ముఖ్యమంత్రి అభ్యర్థిని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. గోవా ఆప్ సీఎం అభ్యర్థిగా లాయర్ అమిత్ పాలేకర్ పేరును ఆ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం పనాజిలో జరగిన మీడియా సమావేశంలో అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. గోవాలోని మొత్తం 40 అసెంబ్లీ స్థానాలకు ఆప్ పోటీ చేస్తుందని వెల్లడించారు. గోవా ప్రజలు ఆప్‌కు పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అయితే గత ఎన్నికల్లో 40 స్థానాలకు గానూ 39 స్థానాల్లో పోటీ చేసిన ఆప్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. అయితే ఈ సారి ఆప్ గోవాలో అధికారంలోకి వస్తే ఢిల్లీ మోడల్‌లో రాష్ట్రాన్ని అభి?ద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా 2017లో జరిగిన గోవా ఎన్నికల్లో ఎల్విస్ గొమెస్ నేతృత్వంలో ఆప్ బరిలోకి దిగింది. అయితే ఆయన వివిధ కారణాలతో 2020లో పార్టీని వీడాను. ఈ నేపథ్యంలో ఆప్ ఆద్మీ పార్టీ కొత్త సీఎం అభ్యర్థిని రంగంలోకి దింపింది.

# పెద్ద ఎత్తున కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం అని రేవంత్ నేతలకు వివరించే ప్రయత్నం చేశారు. హైదరాబాద్ ఇందిరాభవన్‌లో డిజిటల్ మెంబర్‌షిప్ కోసం నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. నేతలకు సభ్యత్వ నమోదుపై దిశానిర్దేశం చేశారు. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. మండలాలలో అధ్యక్షులు సరిగా పని చేయకపోతే వారిపై చర్యలు తప్పవన్నారు. మండలంలో 10 వేలు, నియోజకవర్గంలో 50 వేలు, పార్లమెంట్ నియోజక వర్గంలో 3.5 లక్షల సభ్యత్వం చేయిస్తే వారికి రాహుల్ గాంధీతో సన్మానం చేయిస్తానని గతంలో చెప్పారు.రేపు అసెంబ్లీ ఇన్‌ఛార్జిలతో మెంబర్షిప్ పైన సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. 30వ తేదీన ప్రత్యేకంగా ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గం వారీగా సమీక్ష చేస్తాం అని తెలిపారు. కార్యకర్తలు, నేతలు



సభ్యత్వంపైనే దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి తప్పకుండా పదవులు వస్తాయని భరోసా ఇచ్చారు. పెద్దఎత్తున సభ్యత్వం చేయించిన నాయకులకు పార్టీలో గుర్తింపు దక్కుతుందని అన్నారు.ఏఐసీసీ ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వం క్రియాశీలకంగా తీసుకుని పనిచేయాలని నేతలకు రేవంత్ సూచించారు. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బూతుకు వంద మంది చొప్పున సుమారు 34 వేల పోలింగ్ బూతుల్లో సభ్యత్వం చేయించాలని వివరించారు. ఎవరెన్ని సభ్యత్వాలు చేయిస్తున్నారో ఏఐసీసీ అధినేతల వద్ద రోజువారి సమాచారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శులు బోసురాజు, శ్రీనివాస్ కృష్ణన్, ఎమ్మెల్యే సీతక్క, వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, హర్కర వేణుగోపాల్, మల్లు రవి, దీపక్ జాన్, చిన్నారెడ్డి, నిరంజన్, వేం నరేందర్ రెడ్డి, సోహైల్ తదితరులు హాజరయ్యారు.

### 317 జీవోను

# సవరించండి

మొదటిపేజీ తరువాయి..

సీఎస్‌కు టీఎన్జీవో నేతలు విజ్ఞప్తి చేశారు. 317 జీవోను అనుసరించి లోకల్ క్యాడర్ ఉద్యోగుల బదిలీలలో ఉ ద్యోగులకు పరస్పర బదిలీలకు, భార్యాభర్తల కేసులకు, అప్పీల్ల ప్రక్రియలో సీనియర్, జూనియర్లకు జరిగిన పొరపాట్లను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరినట్లు టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ తెలిపారు.ఉద్యోగులకు మేలు జరిగేలా వారికి మూడు కరువు భత్యం డీఏ బకాయిలను చెల్లించడానికి అనుమతించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలంగాణ ఎన్జీవోల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. ఉద్యోగుల విభజనకు సంబంధించి టీఎన్జీవోలు తమ దృష్టికి తీసుకొచ్చిన విషయాలను సీఎం కేసీఆర్‌కు నివేదిస్తానని సీఎస్ సోమేశ్ కుమార్ తెలిపారు. స్పౌస్ కేసులు, మ్యూచువల్ కేసులతో పాటు అప్పీల్స్ ను పరిష్కరించడం లాంటి అంశాలలో త్వరలోనే ముఖ్యమంత్రి తెలిపి ఉత్తర్వులు విడుదల చేస్తామని, ప్రధానంగా ఉద్యోగులకు వెసులుబాటు కల్పిస్తామని సీఎస్ హామీ ఇచ్చినట్లు టీఎన్జీవో నేతలు తెలిపారు.

# ఆంట్రిక్, దేవాస్‌ల ఒప్పందం మోసపూరితం

**ఆర్బిట్రేటర్‌ను నియమించని యూపీఏ**

**దేవాస్ వైండప్‌ను సమర్థించిన సుప్రీం సమర్థించింది**

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్**

న్యూఢిల్లీ,జనవరి19: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోకు చెందిన ఆంట్రిక్స్ కార్పొరేషన్, దేవాస్ మల్టీ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ మధ్య 2005లో జరిగిన ఒప్పందం మోసపూరితమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలిపారు. యుపిఎ ప్రభుత్వం ఈ కేసులో ఆర్బిట్రేటర్‌ను నియమించ లేదన్నారు. దేవాస్ కంపెనీని వైండింగ్ అప్ చేయాలని నేషనల్ కంపెనీ లా అపిలేట్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థించిందని, సమగ్రమైన ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ నేతత్వంలోని యుపిఎ ప్రభుత్వం తప్పుడు పనులకు ఏ విధంగా పాల్పడిందో సుప్రీం కోర్టు ఆర్డర్ స్పష్టం చేస్తోందన్నారు. ఆంట్రిక్స్-దేవాస్ ఒప్పందం దేశ భద్రతకు వ్యతిరేకమని చెప్పారు. దేశ భద్రతా ప్రయోజ నాలకు ఉపయోగించే ఎస్-బ్యాండ్ స్పెక్ట్రమ్‌ను ఆంట్రిక్స్-దేవాస్



ఒప్పందం కోసం కేటాయించ డానికి యూపీఏ ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగపరిచిందని ఆరోపించారు. ఆంట్రిక్స్ ఒప్పందం ద్వారా జరిగిన మోసం నుంచి దేవాస్ కంపెనీ తప్పించుకోకుండా చూడటం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి న్యాయస్థానంలోనూ పోరాడుతోందని చెప్పారు. పన్ను చెల్లింపు దారుల సొమ్మును కాపాడటం కోసం తాము పోరాడుతున్నామన్నారు. తాము పోరాడని పక్షంలో ఆంట్రిక్స్-దేవాస్ ఒప్పందం కోసం పెద్ద ఎత్తున సొమ్ము చెల్లించవలసి వచ్చి ఉండేదన్నారు.

రెండు ఉపగ్రహాలపై స్పేస్ సెగ్మెంట్ కెపాసిటీ లీజు కోసం ఈ ఒప్పందం కుదిరింది. అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో 2011లో మన్మోహన్ సింగ్ నేతత్వంలోని యుపిఎ ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో దేవాస్ ఇండియా-మారిషస్ బైలేటరల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ అగ్రిమెంట్‌ను ఉటంకిస్తూ దావా వేసింది. పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్, ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లలో విజయాలు సాధించింది. దేవాస్ కంపెనీకి 1.3 బిలియన్ డాలర్లు చెల్లించాలని ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ కామర్స్ 2015లో తీర్పు చెప్పింది. అదేవిధంగా పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఇచ్చిన తీర్పులో దేవాస్‌కు 111 మిలియన్ డాలర్లు, వడ్డీ, ఖర్చులు చెల్లించాలని భారత ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆంట్రిక్స్ కంపెనీ పూర్తిగా భారత ప్రభుత్వ యాజమాన్యంలో ఉంది. దేవాస్‌ను వైండింగ్ అప్ చేయాలని గత ఏడాది జనవరిలో ఆంట్రిక్స్ పిటిషన్ దాఖలు చేసింది.



## పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్వర్యంలో అన్నదానం

**జనగామ జనవరి 19 (ప్రజామంటలు):** రైల్వే సిగ్నల్ డిపార్ట్మెంట్‌కి చెందిన పసలాడి సాయి ప్రసాద్ బదిలీ పై వెళుతున్న సందర్భంలో జనగామలో బుధవారం నిరుపేద గుడిసె వాసులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ మరెన్నో ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేయాలనీ కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్, నామాల సిద్దు గౌడ్, కర్రే రాజశేఖర్, సాయి, నలీన్, పవన్, రంజిత్, రోహిత్, నాని, ప్రశాంత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

### - ఎంఈఓ కొమ్మేర శ్రీనివాస్ రెడ్డి

**హుజూరాబాద్ జనవరి 19 (ప్రజామంటలు):** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలనీ మండల విద్యాధికారి కొమ్మేర శ్రీనివాస్ రెడ్డి పిల్లల తల్లిదండ్రులను కోరారు. కరోనాతో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి స్కూల్లో చేర్పించేందుకు పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా బడిబయట పిల్లల సర్వే నిర్వహిస్తుందన్నారు.



హుజూరాబాద్ మండలం లోని తుమ్మనపల్లి గ్రామంలో సీఆర్పీలు నిర్వహిస్తున్న బడి బయట పిల్లల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.... 6 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలతో పాటు దివ్యాంగుల పిల్లల వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు గుండ రాజిరెడ్డి, మాదం రవి బాబు, సముద్రాల రమేష్, శనిగరపు సుధామను, రంగు దామోదర చారి, తాళ్ల పెల్లి అమరేందర్ గౌడ్ పాల్గొన్నారు.



స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామ మాజీ సర్పంచ్ నోముల మల్లారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి



కరీంనగర్ తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షుడు కొండ నవీన్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తోట కిరణ్ కుమార్. పాల్గొన్న వర్కింగ్ ప్రెసిడెంటు తూముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాం నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కల్లేపెల్లి అశోక్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు

## నూతన విద్యావిధానంపై క్యాబినెట్ ఆమోదం హర్షణీయం



**కథలాపూర్ జనవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై ఆమోదం తెలపడంపై జెడ్పీటీసీ నాగం భూమయ్య హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం నూతనరూప కల్పన తెచ్చేందుకు నూతన విద్యావిధానంతో ఆరోగ్యవంతమైన పాఠశాలలు విద్యాబోధన కోసం రూ 7300 కోట్ల మంజూరు కు కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలుపడం పట్ల సీఎం కేసీఆర్ కు, ఎమ్మెల్యే రమేష్ బాబు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.

## జనగామలో స్వచ్ఛభారత్ బాండింగ్ కార్యక్రమం

**జనగామ జనవరి 19 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్, ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా బుధవారం స్వచ్ఛభారత్ బాండింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావని స్మరిస్తూ మహాత్మ గాంధి విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమున, కమీషనర్ నర్సింహ్మా, కౌన్సిలర్లు జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## సిపిఎం తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయండి

**జనగామ జనవరి 19 (ప్రజామంటలు):** 2022 జనవరి 22 నుండి 25 వరకు తుర్కయాంజాల్, రంగారెడ్డి జిల్లాలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జనగామ పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... కరోనా మహమ్మారి బిలినియర్ల పాలిట బోనాంజాగా మారిందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక హింస కొనసాగుతుందని తెలిపారు. ధనవంతులు మరింత ధనవంతులుగా మారే విధానాలను ప్రభుత్వాలు రూపొందిస్తున్నామని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం యువకులకు చేసిందేమీ లేదని, నిత్యావసర సరకుల ధరలు పెరిగిపోతున్నాయన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టిందని, ఇంధన ధరలు సైతం పెంచేసిందన్నారు. మత రాజకీయాలు చేస్తూ మైనార్టీలపై ద్వేషం ప్రేరేపిస్తుందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని 2022 కల్లా రెట్టింపు చేస్తామని గొప్పలు చెప్పిన మోడీ సర్కార్ ఎరువుల ధరలను భారీగా పెంచి రైతులకు ఖర్చులను రెట్టింపు చేసిందన్నారు. అన్నదాతలకు కోలుకోలేని దుస్థితి తెచ్చిందన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి నిరుద్యోగులతో చెలగాటం ఆడుతూ సామాన్య ప్రజలను



సైతం ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగడుతూ రాబోయే రోజుల్లో పోరాటాల రూపకల్పనకు ఈ మహాసభలు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, సాంబరాజు యాదగిరి, రాపర్తి సోమయ్య, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్, ఎన్నకుస కుమార్, పొదల నాగరాజు, ఎం.డి. షబానా, జోగు ప్రకాష్, బి. చందూనాయక్, మునిగేల రమేష్, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్, కొడపాక యాకయ్య, ఎం.డి. అజారోద్దిన్, నాయకులు బిట్ల గణేష్, గంగాపురం మహేందర్ పాల్గొన్నారు.

## ఈ తిండితో కోలుకోవడం ఎలా...?

### సాధారణ ఫుడ్డుతో కోవిడ్ బాధితుల పరేషాన్

### 2 నెలలు గడిచినా ఇంకా పునరుద్దరించని కోవిడ్ డైట్

**సికింద్రాబాద్ జనవరి 19 (ప్రజామంటలు):** కోవిడ్ పేషంట్లకు రాష్ట్ర ప్రభుత్వం గత 2 నెలల క్రితం నిలిపివేసిన కోవిడ్ స్పెషల్ డైట్ను ఇప్పటి వరకు తిరిగి పునరుద్దరించకపోవడంతో కరోనా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ పేషంట్లకు ఇచ్చినట్లుగానే తమకు మాములు ఫుడ్డును ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

వివరాలు ఇవి...మెరుగైన వైద్య సేవలతో పాటు రోగులు త్వరగా కోలుకోవాంటే వారికి పౌష్టికాహారం అవసరమని భావించి కరోనా బాధితులకు సాధారణ ఆహారం కాకుండా డ్రైఫ్రూట్స్, చికెన్, గుడ్లతో కూడిన స్పెషల్ ఫుడ్డును ఇవ్వాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు మొదటి కరోనా పాండమిక్ లో 2020 జూలై 15 నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పటి నుంచి వీరికి బలవర్ధకమైన ఫుడ్డును అందచేస్తున్నారు. అయితే ఇటీవల గత 2 నెలల క్రితం ఉన్నట్టుండి ప్రభుత్వం స్పెషల్ ఫుడ్డును నిలిపేసింది. ఈమేరకు డీఎంఈ పరిధిలోని అన్ని టీచింగ్ ఆసుపత్రుల్లో కోవిడ్ స్పెషల్ డైట్ ను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సెకెండ్ వేవ్ ముగిసిన తర్వాత ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కరోన రోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో 2021 నవంబరు 24వ తేది నుంచి కోవిడ్ డైట్‌ను తాత్కలికంగా నిలిపివేస్తు మెడికల్ ఎద్యుకేషన్ డైరక్టర్ రమేష్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అయితే రెండునెలల సమయం గడిచిపోగా, ప్రస్తుతం కోవిడ్ పేషేంట్లు క్రమంగా పెరుగుతున్నారు. గాంధీ ఆసుపత్రిలో ప్రస్తుతం దాదాపు 160 మంది కోవిడ్ బాధితులకు ట్రీట్మెంట్ ఇస్తున్నారు. పాజిటివ్ పేషంట్లల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించి, వారు త్వరగా కోలుకోవడానికి ఈ ప్రత్యేక డైట్ ఎంతో ఉపకరిస్తుంది. కోవిడ్ డైట్లో స్టీమ్ రైస్, వెజ్ కర్రీ, ఆకు కూరాలతో వండిన పప్పు, సాంబారు, చికెన్ కర్రీ, ఫ్రైడ్ రైస్, స్వీట్, బాయిల్డ్ ఎగ్స్, బనాన, వాటర్ బాటిల్, అప్పడం, తో పాటు డ్రై ఫ్రూట్స్ బాదం, కాజు, కిస్మిస్, పిస్తా, వాల్



నట్, యాప్రికాట్, ఖజ్జూర లు రోజు లంచ్,డిన్నర్ లో ఇస్తారు. అలాగే టీ, పాలు, ఇడ్లీ, ఉప్మా లు మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ గా, తిరిగి సాయంత్రం స్నాక్స్ కింద పలు ఆహార పదార్థాలు ఇస్తారు.

అయితే ఇప్పుడు ఇవి ఏమీ లేకుండా సాధారణ ఫుడ్డును మాత్రమే అందచేస్తున్నారు. కేవలం పప్పు, అన్నం,కూర, పెరుగు మాత్రమే ఇస్తున్నారని, ఇలాంటి ఫుడ్డుతో తాము కోలుకోవడం ఎలా అని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి, తిరిగి కోవిడ్ డైట్ ను పునరుద్దరించాలని కోరుతున్నారు.

### ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళాను : రాజారావు, గాంధీ సూపరింటెండెంట్

వైద్య ఉన్నతాధికారులతో బుధవారం జరిగిన జూమ్ మీటింగ్ లో కోవిడ్ డైట్‌ను తిరిగి పునరుద్దరించే విషయాన్ని ప్రస్తావించినట్లు గాంధీ సూపరింటెండెంట్ రాజారావు తెలిపారు.

ప్రభుత్వ కోవిడ్ ఆస్పత్రుల్లో కరోన రోగులకు కోవిడ్‌డైట్‌ను అందించేందుకు వైద్య ఉన్నతాధికారులతోపాటు డీఎంఈ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కోవిడ్ డైట్ తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## జగిత్యాలను స్వచ్ఛ జగిత్యాల చేయడమే లక్ష్యం

### చేర్ పర్సన్ డా. బోగ శ్రావణి

**జగిత్యాల జనవరి 19 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణమునకు నర్సింగపూర్ డంపింగ్ యార్డ్‌లో నిర్మాణం అవుతున్న కంపోస్టు షెడ్, డి.ఆర్.సి.సి సెంటర్ మరియు ఎఫ్.యస్.టి.పి ప్లాంటు ను మరియు చింత కుంట చెరువు పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్.

ఈ సందర్భముగా వారు మాట్లా డుతూ.... పట్టణమును స్వచ్ఛ జగిత్యాల దిశగా మార్చుటలో భాగముగా పట్టణ పారిశుద్యమును మెరుగు పరుచుటకు బిన్స్ పంపిణి చేశామని, నూతన వాహనములు కొనుగోలు చేశామని అలాగే ఎరువు తయారు చేయుటకు కంపోస్టింగ్ షెడ్ మరియు డి.ఆర్.సి.సి. సెంటర్ నిర్మాణం చేస్తున్నామని అలాగే ఇంటర్ మీడియేట్ పాయింట్ అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అలాగే పట్టణములో ప్రజల కోసం ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే ఇప్పటికే టి.ఆర్ నగర్ లో మియవాకి ఫారెస్టు (చిట్టడివి) అభివృద్ధి చేశామని అలాగే చింతకుంట లో కూడా పార్కును



అభివృద్ధి పరుచుటకు పనులు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో ప్రజలు అందరూ పాల్గొని చెత్తను ఇంటి వద్దనే తడి పొడిగా వేరు చేసి అంధించాలని మరియు తడి చెత్తను ఇంటి వద్దనే హెూమ్ కంపోస్టింగ్ చేసుకోవలని మరియు పరిసరములను పరిశుభ్రముగా ఉంచుకోవలాని ప్రజలు అందరు భాగస్వామ్యం అయి పట్టణమును స్వచ్ఛ జగిత్యాలగా మార్చుటకు చేయి కలపాలని తెలిపారు. వారి వెంట కౌన్సిలర్లు మేక పద్మావతీ పవన్, రాజీద్దీన్, నాయకులు బాలె శంకర్, వొద్ది రామ్మోహన్, మ్యాకల పవన్, క్రాంతి, డి.ఈ. రాజేశ్వర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రాము, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు విద్యను దూరం చేస్తూ చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం : చట్ల సమ్మయ్య

**చిగురుమామిడి జనవరి 19 (ప్రజామంటలు):** తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం కరోనా కేసులు పెరుగుతున్నా యని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం సరైంది కాదని ఇప్పటికే గత రెండు సంవత్సరాల నుంచి కరోనా వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్లీ ఇప్పుడు జనసాంద్రత ఉంటున్న వాటిని మూసివేయకుండా కేవలం విద్యాసంస్థలు మూసివేయడం సరైంది కాదని పక్కనున్న



విద్యాసంస్థలను ఏకపక్ష నిర్ణయాలతో మూసి వేయడం సరికాదని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో మన రాష్ట్రం కన్నా ఎక్కువ కేసులు ఉన్నా అక్కడి ప్రభుత్వం విద్యాసంస్థలు మూసివేయమని విద్యార్థులకు భరోసా కల్పిస్తామని ప్రకటించి విద్యాసంస్థలు నిర్వహిస్తే మన ప్రభుత్వం సెలవులు ఇచ్చిందని రాబోయే రెండు ,మూడు నెలలు పూర్తిగా పరీక్షాల సమయం అని ఇప్పుడు

రాష్ట్రంలో విద్యావ్యవస్థకు భరోసా కల్పిస్తామంటే మన రాష్టంలో ప్రభుత్వం చాతకాక సెలవులు ఇచ్చిందని ఆన్లైన్ తరగతుల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని మళ్ళీ చదువులో వెనుకబడే అవకాశం ఉందని సెలవులపై ప్రభుత్వం పునరాలోచిం చాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ చట్ల సమ్మయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒమిక్రన్, కరోనా పేరుతో ప్రభుత్వం కేవలం ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తే ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని ఇంటర్మీడియట్ ఆపై చదువుతున్న విద్యార్థులకు కరోనా నిబంధనలు పాటిస్తూ మాస్కులు, శానిటేషన్ తో విద్యాసంస్థలు నిర్వహించాలని ప్రభుత్వం మీటింగ్ లు ర్యాలీలు చేస్తే రని కరోనా విద్యాసంస్థల్లో విద్యార్థులు ఉంటే వస్తుందా అని విద్యాసంస్థల సెలవులపై పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు.



కరీంనగర్ లోయర్ డ్యామ్ దగ్గర జరుగుతున్న వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ పట్టణం లోని 4వ డివిజన్ లో ఓపెన్ జిమ్ ను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించి, అనంతరం డివిజన్ లో పైప్ లైన్ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ నుజ్హత్ ఫర్వీన్ అలీ మరియు కాలనీవాసులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## వృత్తి కథలు సంకలనానికి బి.ఎస్. రాములు ఆర్థిక సహాయం

**హైదరాబాద్ జనవరి 19 (ప్రజామంటలు):** వృత్తి కథలు సంకలనం ప్రచురణ కోరకు ప్రముఖ రచయిత్రి జ్వలితకు సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు ఆర్థిక సహాయం అందజేశారు. బి.ఎస్. రాములు ఇటీవల గుండె నొప్పికి గురై రెండు స్టెంట్ లు పడి కోలుకుంటున్న సందర్భంలో బుధవారం సుప్రసిద్ధ రచయిత్రి జ్వలిత పరామర్శించారు. ఏడాదిగా జ్వలిత సేకరించిన వృత్తి కథలు సంకలనం కోసం తమవంతుగా బి.ఎస్. రాములు 5,000 రూపాయలు ఈ సందర్భంగా అందజేశారు. ఆధునిక సాహిత్యంలో వృత్తి కథలు సంకలనాలకు ఆద్యుడు అందె నారాయణ స్వామి 113 జయంతి నాడు వెలువడిన సమగ్ర కథా సంకలనం ప్రతిని బి.ఎస్. రాములు జ్వలితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్. రాములు సతీమణి శ్యామల, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**భీమదేవరపల్లి జనవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసి) నిర్మాణ రంగ సంస్థ ద్వారా భవన నిర్మాణ రంగంలో పని చేయుచున్న 18-45 వయస్సు గల యువతీ



యువకులకు, ఈ నెల 20 నుంచి 15 రోజుల పాటు ఎస్ఆర్కే పాఠశాలలో ఉచితంగా వృత్తి పరమైన శిక్షణా కార్యక్రమము ఇవ్వబడునని శిక్షకుడు సునీల్ కుమార్ తెలిపారు. శిక్షణ కోర్సులలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, మోషన్ (తాపీ పని) కోర్సులో శిక్షణతో పాటు ఉచిత భోజన సదుపాయం మరియు ఉచిత టీ - షర్ట్ సేఫ్టీ హెల్మెంట్ ఉచిత స్టేషనరీ (నోట్ బుక్స్, పెన్) స్టయిఫండ్ రోజుకు రూ. 300 ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి బయోడేటతో (జిరాక్స్ కాపీలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డ్, లేబర్ కార్డు, బ్యాంక్ అక్కౌంట్ మరియు 4 కలర్ పాస్ ఫోటోలు) తీసుకొని ఈ క్రింది ఫోన్ నంబర్లలో 9963611239, 9951211807, 9840179709 ) సంప్రదించాలని కోరారు.

## ఉచిత కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ తరలింపు

**జనగామ జనవరి 19 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో గత వారం రోజుల పాటుగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిభిరంలో 25 మందికి ఆపరేషన్స్ అవసరమని నిర్ణయించి, అలాగే గత వారం ఆపరేషన్స్ చేసుకున్న 16



మందిని ఉచితంగా బస్‌లో హైదరాబాద్ లోని ఎం.ఎస్. రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ కు ఉచిత కంటి ఆపరేషన్స్ కోసం బుధవారం తరలించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు జైన రమేష్, జోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణా రెడ్డి, యెడమ సంజీవ రెడ్డి, కార్యదర్శి యెడమ మోహన్ రెడ్డి, తొదుపునూరి వెంకట నారాయణ, రేష్మా, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లో ఇటీవల మరణించిన బైరి రాజయ్య కుటుంబ సభ్యులను వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన తిరుపతి రెడ్డి, నరేందర్రెడ్డి, సదానందం, మల్లయ్య

## జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పాలాభిషేకం

**కామారెడ్డి జనవరి 19 (ప్రజామంటలు):** జిల్లాలోని బాన్సువాడ మండల పరిధిలోని బోర్లం గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి ధ్వంసం చేశారు. ఈ సంఘటన నిరసిస్తూ బాన్స్వాడ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాత బాలకృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహాత్ముడి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని



వెంటనే వారిని పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నాగులగమ మురళి, కోశాధికారి వంశీ, పట్టణ కార్యదర్శి రుద్రాంగి గంగాధర్, తుప్తి నాగరాజు, కాసం శ్రీనివాస్, చిదుర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తెరాస పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఈ శ్రమ్ కార్డ్ పేరుతో దోపిడీ

### 100 రూపాయలు వసూలు చేస్తున్న పట్టించుకోని అధికారులు

**సారంగపూర్ జనవరి 19 (ప్రజామంటలు):** సారంగపూర్ మండలం రంగపేట్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శ సమక్షంలో ఈ శ్రమ్ కార్డు పేరిట 100 రూపాయలు వసూలు చేస్తు గ్రామ ప్రజలను దోపిడీకి గురి చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం గ్రామ వర్కర్ తో డప్పు చాటింపు చేపించి ఈ రోజు అమాయక ప్రజలను చూసి 100 రూపాయల చొప్పున వసూలుకు పాల్పడుతున్నారు. ఈ కార్డును ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది. అయినను గ్రామసర్పంచ్ భర్త అండ దండలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులు. ఈ సంఘటన గురించి మండల అభివృద్ధి అధికారిని సంప్రదిం




చగా పొంతనలేని సమాధానం ఇస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. అధికారులు ఈ సంఘటన పై చర్యలు తీసుకోకుండా సర్పంచ్ భర్తకు గ్రామ కార్యదర్శికి సహకరించిన ఎంపిడిఓ, కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుచున్నారు.

## బుగ్గారంలో జరిగిన చిన్నారి అత్యాచార కేసులో నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు

**బుగ్గారం/ధర్మపురి జనవరి 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నారి తల్లి పిర్యాదు మేరకు క్రైం నం.7/2022 అండర్ సెక్షన్ 376(ఎబి)ఐపిసి, సెక్షన్ 5 ఆర్ / డబ్ల్యూ 6 ఆఫ్ పోక్సో ఆక్ట్ -2012 లో కేస్ నమోదు చేసినట్లు ధర్మపురి సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. బాధిత చిన్నారి, పిర్యాదిని మహిళ ఎస్సై చే స్టేటమెంట్ రికార్డు చేపించామని, మెడికల్ టెస్ట్ గురించి జగిత్యాల హాస్పిటల్ కి పంపించడం



జరిగిందన్నారు. తదుపరి మిగిలిన సాక్షులను విచారించి బుధవారం నిందితుడు అయిన అన్నపురం శ్రీనివాస్ గౌడ్ తండ్రి శంకరయ్య, 49 ఏండ్లు గల బుగ్గార%శీ% వ్యక్తిని అదుపులోకి తీసుకొని, జ్యూడిషల్ రిమాండ్ గురించి కోర్ట్ లో హాజరుపర్చడం జరిగిందన్నారు. నిందితునిపై షీట్ కూడా ఓపెన్ చేయడం జరుతుందన్నారు. ఫిర్యాదిని గాని, వారి బంధువులను గాని, సాక్షులను గాని ఎవరైనా బెదిరిస్తే, బెదిరించిన వారిపైన కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ధర్మపురి సిఐ వివరించారు.

## మెట్‌పల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్తపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

**మెట్ పల్లి జనవరి 19 (ప్రజామంటలు):** మెట్ పల్లి మున్సిపల్ ఛైర్ పర్సన్ భర్త, టీఆరెస్ నాయకులు డా. సత్యనారాయణ తో తనకు ప్రాణహాని ఉందని బుధవారం హైదరాబాద్ లోని మానవ హక్కుల కమిషనుకు ఫిర్యాదు చేసినట్టు బాధితుడు వన్నెల శశి పేర్కొన్నాడు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో అతడు మాట్లాడుతూ డా. సత్యనారాయణ అనుచరుడు, తిరుమల నర్సింగ్ హోమ్ మెడికల్ షాప్ నిర్వాహకుడు సిలివేరి మహేష్ పై తన సోదరీమణులు మెట్ పల్లి కోర్టులో సివిల్ దావా వేసినందుకు ప్రతీకారంతో గత 15 వ తేదీన తన ఆఫీస్ కు బలవంతంగా తీసుకు వెళ్లి, కోర్టులో కేస్ వాపస్ తీసుకోకపోతే చంపేస్తానని బెదిరించడం వల్ల గత్యంతరం లేక మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించనని అన్నారు. ఇక్కడి



ఎమ్మెల్యే తో పాటు పోలీసులు కూడా నా మనుష్యులే నని, నువ్వెక్కడ చెప్పుకుంటావో చెప్పుకోపా అని డా. సత్యనారాయణ బెదిరించడం వల్ల తనకు తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని వాపోయాడు.

## కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీన గ్రామాల కీలక రికార్డులు మాయం

కరీంనగర్ జనవరి 19 (ప్రజామంటలు): కరీంనగర్ పట్టణ కార్పొరేషన్ లో రోజుకో అవకతవకలు ఒక్కక్కటిగా బయపటపడుతున్నాయి. 2020 వ సంవత్సరం కార్పొరేషన్ పరిధిలో గల గ్రామాలు విలీనం చేసి గ్రామపంచాయతీ నుండి స్వాధీనం చేసుకున్న రికార్డులు కనిపించకుండా పోయాయి. సంవత్సర కాలంగా రికార్డులు మాయమైన కనీసం సంబంధిత అధికారులు విచారణ చేయకుండా, ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా, బయటికి తెలియజేయకుండా చేయడం పలు విమర్శలకు దారితీస్తోంది. నిన్న జరిగిన ఏసీబీ దాడితో ఒక్కసారిగా రికార్డుల మాయం చూస్తే పలు అనుమానాలు కలుగుతున్నాయి. కీలక శాఖలలో ఉండే పోస్టులు కాలిగా ఉండడం, అధికారులు పోస్టింగ్ చేసిన ఇతర కారణాలు పేర్కొంటూ ఇతర ప్రదేశాలకు బదిలీ చూసుకోవడం, కీలక శాఖలు ఒక్కరే చూస్తుండడం పలు అవకతవకలు జరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సర్దార్ రవీందర్ సింగ్‌కు "ట్రస్మా"ను విమర్శించే నైతిక హక్కు లేదు

**- ట్రస్మా రాష్ట ఉపాధ్యక్షుడు కాశిరెడ్డి ఆదిరెడ్డి**

**భీమదేవరపల్లి జనవరి 19 (ప్రజామంటలు):** కరీంనగర్ లో బుధవారం జరిగిన ప్రత్యేక పత్రికా సమావేశంలో కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ ట్రస్మాపై మరియు అధ్యక్షుడిపై చేసిన వ్యాఖ్యలను ట్రస్మా రాష్ట ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ పాఠ శాలలపై (ట్రస్మా) అర్ధరహిత వ్యాఖ్యలు చేయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. పుట్టినప్పటి నుండి కరీంనగర్ లో ఉన్న మాజీ మేయర్ ఏ బడ్జెట్ పాఠశాలలో ఆయన చెప్పిన ఫీజులు తీసుకుంటున్నారో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేస్తున్నాము. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మా నాయకుడు యాదగిరి శేఖర్ రావును ఎవరు ఒప్పించి ఎన్నికల నుండి ఉపసంహరణ చేయించారో రవీందర్ సింగ్ చెప్పాలని అన్నారు. మైనారిటీవి అయిన నీకు సీఎం కేసీఆర్ అర్హత లేకున్నా మేయర్ చేసాడు. కానీ నువ్వు వెన్నుపోటు పొడిచి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని కోట్లు తీసుకున్నావో ప్రజలకు తెలుపలన్నారు. మా నాయకుడి గూర్చి మాట్లాడే అర్హత నీకుందా? ఎమ్మెల్సీ పదవిని తృణపాయంగా వదిలిన ఘనత శేఖర్ రావుది. నువ్వంటున్న లక్షల్లో ఫీజులు తీసుకునే కార్పొరేట్ పాఠశాలల యజమానులు ఎవరో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని ట్రస్మా పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ట్రస్మా బడ్జెట్ పాఠశాల కొరకు తనవంతు ప్రయత్నాలు కొనసాగిస్తుందని, ట్రస్మా నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నాయనే విషయాన్ని గమనించాలని అన్నారు. ట్రస్మా గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని గమనించాలని, రవీందర్ సింగ్ వాఖ్యలను ట్రస్మా రాష్ట్ర పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.



## ఎంపిగా గెలిచి ఏం అభివృద్ధి చేశావ్?

### రైతులను మోసం చేసిన ఎంపి అరవింద్ రాజీనామా చేయాలి

### కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు డిమాండ్

**కోరుట్ల టౌన్ జనవరి 19 (ప్రజామంటలు):** ఎంపిగా గెలిచి వెంటనే పసుపు బోర్డ్ తెస్తా అని చెప్పి బాండ్ పేపర్ రాసిచ్చి గెలిచి ఏళ్లు గడిచినా బోర్డ్ తెచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పసుపు పంటకు 15000 రూపా యల మద్దతు ధర ఇప్పిస్తానని చెప్పి రైతులను మోసం చేశావని అన్నారు.ముత్యంపేట చక్కర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని ఒక వేల ప్రభుత్వం తెరిపించక పోతే తానే తన స్వంత నిధులతో చెక్కెర కర్మాగారం నిర్మాణం చేస్తానని చెప్పి ఈ రోజు దేనికి చెక్కెర ఫ్యాక్టరిని సందర్శించడానికి వచ్చావని ప్రశ్నించారు. ఆనాడు ఎంపిగా ఉన్న కవిత ఇలాంటి మాటలే చెపితే చివరకు ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పి చిత్తు చిత్తుగా ఓడించారని ఎంపీ అరవింద్ కేంద్ర ప్రభుత్వంలో తన పరపతి ఏమి లేదని పసుపు బోర్డు చక్కెర ఫ్యాక్టరీ విషయం లో ప్రజలకు అర్థం అయ్యిందని రానున్న ఎన్నికల్లో బిజెపి ఎంపి అరవింద్‌కు ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని జువ్వాడి కృష్ణ రావు అన్నారు. నిజంగా రైతులపై ప్రజలపై ప్రేమే ఉంటే తన అసమర్ధ పాలనను ఒప్పుకొని ఎంపి పదవికి రాజీనామా చేసి స్వతంత్ర్య అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయాలని ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు.



## అధికారపార్టీ హామీలన్నీ హాం ఫటేనా?

**హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్**

**భీమదేవరపల్లి జనవరి 19 (ప్రజామంటలు):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతోంది. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాల్సి ఉంది. కానీ అధికార పార్టీ యంత్రాంగం గడచిన 7 ఏళ్ళ ల్లో దేవాలయ అభివృద్ధి కోసం ఒక్క పైసా కూడ అభివృద్ధి నిధులు మంజూరు చేయలేదుని హుస్నాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆరోపించారు. అలాగే ముల్క నూరులో 40 బెడ్ రూం ఇళ్ల నిర్మాణం మధ్యలోనే నిలిచి పోయాయని అన్నారు. మండలంలోని 22 గ్రామాల్లో నివాస గృహాలు లేకుండా చాలా మంది పేదలు, నిరూ పేదలు ఇబ్బందులు పడుతున్నప్పటికి అధికార పక్షానికి చీమ కుట్టినట్లు కూడ అనిపించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కట్టించాలని డిమాండ్ చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా భీమదేవరపల్లి మాండలానికి సాగు నీరు అందిస్తామని గొప్పలు చెప్పిన



పాలకుల మాటల నీటి మూటలైనవని అన్నారు. ఇక దేవాదుల ప్రాజెక్టు ద్వారా మండలంలోని కొత్తపల్లి, కొప్పుర్, మాణిక్యాపూర్ గ్రామాలతో పాటుగా ఎల్కతుర్తి మండలం లోని కొన్ని గ్రామాలకు కొంత సాగు నీరు అందే అవకాశం ఉన్నప్పటికి పంటలు ఎండిపోయి రైతుల ధర్నా చేస్తున్నా చలించడం లేదన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న క్యాబినెట్ నిర్ణయం హర్షనీయం

**టీఆర్ఎస్వి కొడిమ్యాల మండల అధ్యక్షులు ఎండీ. అక్బర్**

**కొడిమ్యాల జనవరి 19 (ప్రజామంటలు):** మన ఊరు మన బడి ప్రణాళిక ద్వారా 7,289 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరం నుండి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాలని ప్రయివేటు విద్యాసంస్థలో ఫీజుల నియం త్రణకు చట్టం తీసుకురావాలని క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కీలక నిర్ణయం తీసుకోవడం సంతోషకరమైన విషయం అని కెసిఆర్ ముఖ్యమంత్రి ఐన తరువాత తెలంగాణా రాష్టంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు విద్యారంగంలో సమూ లమైన మార్పులు చేశారానీ తెలంగాణా రాష్ట్రప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత విద్యావ్యవస్థ బలోపేతం ఐనదాని విద్య వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం అదే విధంగా ప్రయివేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణపై చట్టం తీసుకొని రావడం దీని ద్వారా ప్రభుత్వవిద్య మరింత బలోపేతం అవుతుందని, ఇప్పటికే ప్రభుత్వపాఠశాలల్లో మరియు బీసీ, ఏస్సి, ఏస్టి, మైనార్టీ పాఠ శాలలో గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఘననీయంగా పెరిగిందని ప్రయివేట్ విద్యాసంస్థలలో నుండి ప్రభుత్వ విద్యాసంస్థ లలో విద్యార్థులు చేరుతున్నారని ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు లాభం చేకూరుతుందని ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కెసిఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రరెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, చొప్పదండి ఏమ్మెల్యే సుంకే రవిశంకర్ లకు టీఆర్ఎస్వి కొడిమ్యాల మండల అధ్యక్షులు ఎండీ. అక్బర్ కృతజ్ఞతలు తెలిపారు.





## టీఆరెఎస్, బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది

**తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమే : కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్**

**కథలాపూర్ జనవరి 19 (ప్రజామంటలు):** తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమే అని టీఆరెఎస్,బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్.అర్.అర్.ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు రివ్యూ మీటింగులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.... రెండు ప్రభుత్వాలపై వ్యతిరేకత పెరిగినట్టు ప్రజల్లో వ్యక్తం తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చక్కటి అవకాశం అని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్య కర్తలు కృషి చేయాలని సూచించారు. మండల అధ్యక్షులు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, పోతారం ఎంపీటీసీ మండల అధ్యక్షురాలు పులి శిరీష హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మంద లింగమ్మ మరణించగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కావేరి సీడ్స్ అధినేత గుండవరం భాస్కర్ రావు సూచనల మేరకు తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేసిన పామెర సుమన్ రావు

## నవాబుపేటలో పేకాట రాయుళ్ల పట్టివేత కేసు నమోదు..

**అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు : ఎస్సై దాస సుధాకర్**

**చిగురుమామిడి 19 జనవరి (ప్రజామంటలు):** నవాబుపేట గ్రామములో పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి



వారి వద్ద నుండి పేక ముక్కలు, రూ.2700 నగదును సీజ్ చేయడం జరిగింది అని చిగురుమామిడి ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో నవాబుపేట కి చెందిన షేర్ రాంరెడ్డి, ఠాగూర్, అర్జున్ సింగ్, ఠాగూర్, నరేందర్ సింగ్, కూతురు శ్రీపతిరెడ్డి, కాంతాల రాంరెడ్డి, లు ఉన్నారు. వీరు ఐదుగురు కలిసి నవాబుపేట గ్రామం శివారులోని వ్యవసాయ పొలాల వద్ద పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో ఎస్సై సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుళ్లు మురళి, ఓదయ్య, సిబ్బంది సమ్మయ్య, కలిసి అక్కడికి వెళ్లి వారిని పట్టుకోవడం జరిగింది. పేకాట, గుట్కా, గంజాయి, లాంటి అసాంఘిక కార్యకలాపాలు ఎవరు చేసినా ఉపేక్షించబోమని ఎస్సై తెలిపారు. పేకాట సమాచారాన్ని అందించిన బ్లూ కోల్ట్ సిబ్బంది ని చిగురుమామిడి ఎస్సై డి. సుధాకర్ అభినందించారు.

## అంతంతమాత్రంగా జరిగిన సర్వసభ్య సమావేశం

**తరిగొప్పుల జనవరి 19 (ప్రజామంటలు):** మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం దగ్గర సర్వసభ్య సమావేశం ఎంపీపీ జొన్నగాని హరిత అధ్యక్షతన జరిగింది. బదిలీ ప్రకియలో భాగంగా అన్ని శాఖల వారు నూతన ఉద్యోగులు కావడం వలన సర్వసభ్య సమావేశం అంతంత




మాత్రమే జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మజారెడ్డి, యంపిడిఓ జయ రావు, యంపిఓ అలాం, వెస్ యంపిపి చెన్నపురి ప్రమీల, ఎంపిటిసిలు అర్జుల మధుసూదన్ రెడ్డి, భుక్య జుంలాల్, సర్పంచులు బుచ్చిరాజు, బానోతు రవి, బెల్లం రాజు, తదితరులు పాల్గొన్నారు.



జనగామలో మాస్కులు ధరించకుండా తిరుగుతున్నవారికి కోవిడ్ నిబంధనల ప్రకారం ఫైన్ వేసి, వారికి మాస్కులు అందజేసి, కోవిడ్ వైరస్ వ్యాప్తి తీవ్రంగా ఉన్నందున అందరు తప్పనిసరిగా మాస్క్ లు ధరించాలని, కోవిడ్ నిబంధనలు పాటించాలని కోరిన జనగామ ఎస్.ఐ. బి. ప్రవీణ్

## జాతరకు ముస్తాబవుతున్న కేతేశ్వర కంకలమ్మ దేవాలయం

**జన్నారం జనవరి 19 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో పట్టణ శివారులో గల వీర్ల గుట్టపై స్వయంభూగా వెలసిన కేతేశ్వర స్వామి మరియు కంకాలమ్మ దేవాలయాలు ఉన్నాయి. ఇక్కడ ప్రతి సంవత్సరం జనవరి ఆఖరి ఆదివారం రోజున పట్టణ ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటారు ఇక్కడ జరిగే జాతరకు కుల మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు వస్తుంటారు. జన్నారం పట్టణం నాలుగు జిల్లాల సరిహద్దుల్లో ఉండడంతో స్థానిక జిల్లా వాసులే కాకుండా పక్క జిల్లాలైన నిర్మల్, అదిలబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల జిల్లాల నుండి భక్తులు తండోపండాలుగా వస్తుంటారు ఈ సంవత్సరం కూడా భక్తులు అధిక మొత్తంలో వస్తారనే ఉద్దేశంతో ఆలయ కమిటీ సభ్యులు పెద్దయెత్తున ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఎక్కడ మరొక విశేషం ఏమిటంటే కేతేశ్వర శివలింగ దర్శనం ఆలయ శిఖరం పై నిర్మించిన ఏడు అడుగుల శివ లింగం చూడడానికి సాక్షాత్తు ఆ పరమ శివుడే ప్రత్యక్షమైనట్లు కనిపిస్తుంది. దీనిని మంచిర్యాల జిల్లా నస్పూర్ గ్రామానికి చెందిన పర్ల పోచం అనే భక్తుడు నిర్మించాడు. కొండా కింది నుండి చూస్తేనే భక్తులకు కనిపిస్తుంది. భక్తులు స్వామివారికి కింది నుండే మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులు కోరిన కోరికలు నెరవేర్చే దేవునిగా ఇక్కడి ప్రజలు నమ్ముతుంటారు.






## ఆకట్టుకుంటున్న 'గని' టీజర్..

యాక్షన్ ఎలిమెంట్స్‌తో విడుదలైన 'గని' టీజర్ మెగా అభిమానులతో పాటు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న ఈ లేటెస్ట్ మూవీకి కిరణ్ కొర్రపాటి దర్శకుడు. బాలీవుడ్ యంగ్ బ్యూటీ సాయీ మంజ్రేకర్ వరుణ్ తేజ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. బాక్సింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీగా ఉంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన పోస్టర్స్ ఆకట్టుకోగా ఇటీవల వచ్చిన తమన్నా స్పెషల్ సాంగ్‌కు విశేష స్పందన లభించింది. ఇక ఈరోజు వరుణ్ తేజ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ టీజర్‌ను రిలీజ్ చేశారు.

ప్రస్తుతం ఈ టీజర్ అభిమానులతో పాటు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు బాబి, సిద్దు ముద్ద కలిసి భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఎస్ ఎస్ థమన్ సంగీత దర్శకుడు.

## హోస్టుగా మారబోతున్న వెంకటేశ్ ..?

సీనియర్ స్టార్ హీరో విక్టరీ వెంకటేశ్ హోస్టుగా మారబోతున్నరట. ఇప్పటికే స్టార్ హీరోలు స్మాల్ స్క్రీన్ మీద హోస్టుగా సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, రానా దగ్గుబాటి, ఎన్.టి.ఆర్, నాని, సమంత ఇప్పటికే బుల్లితెర మీద రియాలిటీ షోలకు హోస్టులుగా చేసి అలరించారు. ప్రస్తుతం 'ఆహా'లో ప్రసారమవుతున్న అన్‌స్టాపబుల్ టాక్ షోతో బాలకృష్ణ కూడా హోస్టుగా అదరగొడుతున్నారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ 'ఆహా' కోసం ఓ సరికొత్త ఎంటర్‌టైనింగ్ ప్రోగ్రాంను ప్లాన్ చేస్తున్నారట. దీనికి వెంకటేశ్ హోస్ట్‌గా వ్యవహరించనున్నారని ప్రచారం జరుగుతోంది.

ఇది ఎంతవరకు నిజమో తెలీదు గానీ.. వెంకటేశ్ అభిమానులు మాత్రం ఆయనను హోస్ట్‌గా చూడాలని ఆశపడుతున్నారు.



## మహేశ్ బాబుకు విలన్‌గా సునీల్ శెట్టి!

మహేశ్‌బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కే కొత్త సినిమా కోసం టాలీవుడ్ ఈగర్‌గా వెయిట్ చేస్తోంది. థర్డ్ వేవ్ కారణంగా ఈ మూవీ షూటింగ్ కొంత ఆలస్యమవుతోంది. అన్ని కుదిరితే మహేశ్‌తో సినిమాను ఏప్రిల్ నుంచి స్టార్ట్ చేయాలనుకుంటున్నాడట మాటల మాంత్రికుడు. ఈ మూవీకి పాన్ ఇండియా టచ్ ఇవ్వబోతున్నట్లు ఇండస్ట్రీలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే మహర్షిలో మహేశ్‌తో జోడి కట్టిన పూజా



హెగ్డే హీరోయిన్ గా ఎంపిక చేశారు. ఇప్పుడు విలన్ రోల్ కోసం బాలీవుడ్ నుంచి బడా స్టార్ ను రంగంలోకి దింపుతున్నాడట. ఆయన ఎవరో కాదు సునీల్ శెట్టి. ప్రస్తుతం ఈ హిందీ నటుడు టాలీవుడ్ పై ఎక్కువగా ఫోకస్ పెట్టాడు. మోసగాళ్ళు,గని లాంటి చిత్రాల్లో ఆల్రెడీ నటించేశాడు. ఇప్పుడు మహేష్‌కు ప్రతినాయకుడిగా మారుతున్నాడట.

## లాభాల్లో వాటా కావాలంటున్న క్రేజీ హీరో



టాలీవుడ్ క్రేజ్ పెరిగింది. మార్కెట్ స్థాయి కూడా పెరగడంతో కొంత మంది డైరెక్టర్లు హీరోలు రెమ్యునరేషన్ లు స్థానంలో లాభాల్లో వాటాలు అడుగుతున్నారు. భారీ స్థాయిలో తెలుగు సినిమా మార్కెట్ పెరగడం అంతే స్థాయిలో లాభాలు వస్తుండటంతో నిర్మాతలు డైరెక్టర్లకు హీరోలకు పారితోషికాల స్థానంలో లాభాల్లో లాటాలు ఇవ్వడానికి రెడీ అయిపోతున్నారు. ఇప్పుడు ఇదే జాబితాలోకి మన రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా చేరిపోతున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ లైగర్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయికి మించి ఈ మూవీ తెరకెక్కుతోంది. హాలీవుడ్ స్టార్ బాక్సర్ మైక్ టైసన్ ఎంట్రీతో ఈ మూవీ క్రేజ్ భారీగా పెరిగిపోయింది. దీంతో ఈ సినిమాలో నటిస్తున్న విజయ్ దేవరకొండ దాదాపుగా 20 కోట్లు పారితోషికం అందుకుంటున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. లైగర్ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. విజయ్ దేవరకొండ కెరీర్ లోనే ఈ మూవీ అత్యంత భారీ బడ్జెట్‌తో భారీ స్టార్ కాస్ట్‌తో రూపొందుతోంది.

## 'ది ఘోస్ట్'లో సోనాల్ చౌహాన్!

'లెజెండ్', 'పండగ చేస్కో', 'రూలర్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఉత్తరాది అందం సోనాల్ చౌహాన్. ప్రస్తుతం ఆమె 'ఎఫ్3' సినిమాలో నటిస్తోంది. ఇప్పుడీ అమ్మడు తెలుగులో మరో క్రేజీ అవకాశం అంది పుచ్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం నాగార్జున హీరోగా ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో 'ది ఘోస్ట్' అనే చిత్రం రూపొందుతోంది. నారాయణదాస్ కె.నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు, శరత్ మరార్ సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. విభిన్నమైన యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో.. కథానాయికగా తొలుత కాజల్‌ను ఎంపిక చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల ఆమె ఈ చిత్రం నుంచి తప్పుకొంది. దీంతో ఆ పాత్ర కోసం అమలాపాల్, జాక్వెలిన్ పేర్లు పరిశీలిస్తున్నట్లు ప్రచారం వినిపించింది. ఇప్పుడీ పాత్రను సోనాల్ చౌహాన్ దక్కించుకుందని సమాచారం. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని.. తన పాత్ర నచ్చడం వల్ల సినిమా చేసేందుకు సోనాల్ అంగీకరించినట్లు తెలిసింది. ఇందులో నాగార్జున మాజీ రా అధికారిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది.



## వరుణ్ తేజ్‌తో మరోసారి... హరీష్ శంకర్?

వరుణ్ తేజ్ హీరోగా బ్లాక్ బస్టర్ డైరక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం గద్దల కొండ గణేష్. ఈ చిత్రం లో వరుణ్ తేజ్ పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులే వచ్చాయి. వరుణ్ తేజ్ గెటప్ మరియు ఇంటెన్స్ యాక్షన్ తో ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నారు. నేడు వరుణ్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ సోషల్ మీడియా వేదిక గా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పలు కీలక వ్యాఖ్యలు చేయడం జరిగింది. వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష్ పాత్ర కోసం కషపడిన విధానం ను తెలిపారు. చిత్రం కోసం వరుణ్ ఎంతో కష్టపడ్డారు అని, ఎంతో ఇంటెన్స్‌గా నటించాడు అంటూ చెప్పుకొచ్చారు. అలాంటి అద్భుతమైన పాత్రను అధిగమించలేను అంటూ చెప్పుకొచ్చారు హరీష్. వరుణ్ తేజ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన హరీష్, మరోసారి తనతో సినిమా చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## సివిల్ వివాదాల్లో పోలీసు జోక్యం

గత కొన్ని దశాబ్దాలుగా మనం గమనిస్తున్నాం వివాదాలకు సత్వర పరిష్కారం ఆశిస్తూ ధనవంతులు, పేద వారు అనే తారతమ్యం లేకుండా కొంత మంది కక్షిదారులు అక్రమ మార్గాల అన్వేషణలో రౌడీలను, నక్సలైట్లను, రాజకీయ నాయకులను ఆశ్రయిస్తుండగా, కొందరు సివిల్ వివాదాల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్లను ఆశ్రయిస్తున్నారు. ఆ సందర్భంలో బలవంతుడిదే పైచేయి కావటం తద్వారా అన్యాయానికి సత్వర మోక్షం లభిస్తుండగా నిజమైన న్యాయం ఓడిపోతుంది. ఉన్నత న్యాయ స్థానాలు పలు మార్లు సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యాన్ని గర్హించారు. ఏదేని భూమి లేదా స్థిరాస్తి ఎవరి స్వాధీనంలో ఉంది, నిజమైన యజమాని ఎవరు అని విచారణ చేసే పరిధి పోలీసు వారిది కాదు. అదే విధంగా సివిల్ వివాదాల్లో భద్రత కారణాల పేరుతో ప్రతివాది ని పదే పదే పోలీసు స్టేషన్ కు పిలవటం, వాదితో రాజీ కమ్మని బలవంత పెట్టడం కూడా పోలీసు వారికి తగదు. ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు మస్తాన్ సాహెబ్ వర్సెస్ ఆంజనేయులు అనే కేసులో సుదీర్ఘంగా వివరించారు. తమ పరిధిని అతిక్రమించి జోక్యం చేసుకున్న స్టేషన్ హౌజ్ అధికారిపై కేసు నమోదు చేయవలసిందిగా న్యాయస్థానాలు ఆదేశించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యాన్ని సహించబోమని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని రాత పూర్వక ఉత్తర్వులు ఎప్పటి కప్పుడు ప్రభుత్వం జారీ చేస్తున్నప్పటికీ ఒకటీ అరా కేసులు టీవీలు, పత్రికల ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. ఇంత వరకూ బాగానే ఉంది. మరి రౌడీలు, రాజకీయ నాయకుల జోక్యానికి ఎవరు అడ్డుకట్ట వేయాలి. రాజకీయ నాయకులు తమకు కావలసిన వాడికి డబ్బుకో, పరపతికో న్యాయాన్యాయ విచక్షణ లేకుండా మద్దతు పలకడం సహజమైంది. ప్రజలు గ్రహించవలసిన విషయ మేమంటే పోలీసు వారి జోక్యంతో సివిల్ వివాదాల్లో కుదుర్చుకున్న వ్రాత పూర్వక అంగీకారాలు, రౌడీలు, రాజకీయ నాయకుల ద్వారా నయాన్నో భయాన్నో ఏర్పరచుకున్న ఒప్పంద పత్రాలకు ఎటువంటి న్యాయ పరమైన గుర్తింపు ఉండదు. అదే విధంగా పోలీసు స్టేషన్లో, గ్రామాల్లో, పెద్ద మనుషుల సమక్షంలో జరిగే విడాకులు, మాన భంగాలు, అత్యాచారాలు లాంటి కేసుల్లో డబ్బు లావాదేవీలతో ఒప్పందాలు, ఏదో ఒప్పందం ఉల్లంఘించి నారనే కారణంతో గ్రామ పెద్దలు విధించే జరిమానాలకు ఎటువంటి చట్ట బద్ధత ఉండదు. సత్వర పరిష్కారం దొరికిందనే తృప్తి ఉంటుందేమో కానీ భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే అవకాశం లేక పోలేదు. కేవలం న్యాయస్థానాలు, ప్రజా న్యాయ పీఠాలు మాత్రమే చట్టబద్ధమైన అంతిమ పరిష్కారం అందిస్తాయి.

అయితే నిజమైన న్యాయం సక్రమ పద్ధతిలో ఆశించే వారిని న్యాయస్థానాలు తమ చుట్టు ఎన్ని సంవత్సరాలు తిప్పుకుంటాయో తెలియని అయోమయంలో ఉన్నాము. న్యాయం అందించటంలో జరిగే ఆలస్యానికి న్యాయస్థానాలు చెప్పుకునే కారణాలు తప్పక ఆక్షేపణీయమే. ముఖ్యంగా మూడు కారణాలు వింటుంటాం. అవి మంత్రదండం మా చేతిలో లేదు, న్యాయాధికారులు సరిపోను లేరు, మౌళిక సదుపాయాలు లేవు. పది పన్నెండు సంవత్సరాలు వెనక్కి చూస్తే రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయ శాఖకు చివరి రెండు విషయాల్లో బాగానే చేశాయి. ఎన్నో మౌళిక సదుపాయాలు కల్పించాయి. ప్రత్యేక ప్రతిపత్తిని కోరుకునే జ్యుడిషియరీకి అన్ని హంగులతో నూతన కోర్టు భవనాలు, ప్రతి మండలానికి ఒకటికి తక్కువ కాకుండా అడిగినన్ని కోర్టులు, ప్రత్యేక మహిళా కోర్టులు, ప్రత్యేక పోక్సో కోర్టులు, ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టులు, అవినీతి వ్యతిరేక కోర్టులు, సీబీఐ కోర్టులు, ప్రత్యేక సివిల్, క్రిమినల్ కోర్టులు, జువెనైల్ కోర్టులు, కాదనకుండా అడిగినంత సిబ్బంది, మంచి వేతనాలు, ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ న్యాయవాదులు, కంప్యూటర్లు, లాప్ టాప్ లు, సెల్ ఫోన్లు, స్టేషనరీ ఇలా దేనికీ కాదనకుండా చేశాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత చేసినా రాష్ట్రాల్లో ఉన్న న్యాయాధికార్ల ఖాళీల మూలంగా కేసులు పరిష్కరించే నాథుడు లేని స్థితిలో తనలో తానే మథన పడుతున్నాడు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన సగటు పౌరుడు.

ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి! దేశంలోని ప్రతి న్యాయ స్థానం, హైకోర్టు నుండి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు దాకా, తమ తమ కోర్టుల్లో ఎన్ని కేసులు విచారణ పరిధిలో ఉన్నాయి, ఎన్ని కేసుల్లో తీర్పులు ఇచ్చారు, ప్రతి కేటగిరీ లో విచారణ జరుప వలసిన అతి పాత కేసు ఏ సంవత్సరానికి చెందింది లాంటి వివరాలు ఆరు నెలలకో సారి ప్రజలకు తెలిసేలా అందుబాటులో ఉంచాలి. సుప్రీం కోర్టు, హైకోర్టులు వారి వివరాలను పత్రికలకు విడుదల చేయాలి. మిగతా న్యాయ స్థానాలు ఈ వివరాలను వారి పబ్లిక్ నోటీసు బోర్డులో ప్రజలు చూసేలా ప్రదర్శించాలి. ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ న్యాయవాదుల అనధికారిక గైరాజరుపై కోర్టులు నివేదిక పంపాలి. అలసత్వానికి, ఆలస్యానికి బాధ్యులైన న్యాయ వాదులను గుర్తించి సంబంధిత న్యాయాధికారి కొంత గడువిచ్చి హైకోర్టు ద్వారా బార్ కౌన్సిల్ కు తెలియ జేయాలి. మూడు సార్లు ఫిర్యాదుకు గురైన న్యాయవాదిపై బార్ కౌన్సిల్ చర్యలు తీసుకోవాలి. మొక్కుబడి తనిఖీలు కాకుండా హైకోర్టులు దిగువ న్యాయస్థానాలపై ఖచ్చితమైన పర్య వేక్షణ ఉండాలి. లోక్ అదాలత్, ఆర్బిట్రేషన్ లాంటి వ్యవస్థలపై న్యాయ వాదులకు శిక్షణ ఇవ్వాలి. ఈ వ్యవస్థ ద్వారా కేసుకు తుది ముగింపు ఇచ్చిన న్యాయవాదులకు పారితోషికం కల్పించాలి. ఈ చర్యలు సత్వర పరిష్కారానికి మార్గమే కాక రౌడీలు, రాజకీయ నాయకులు, పోలీసుల ఆశ్రయాన్ని నివారించవచ్చు.

ప్రజా మంటలు పాఠకుల కోసం మరియు సామాన్య ప్రజల కోసం న్యాయ పరమైన అంశాలపైన వారికి ఒక అవగాహన కల్పించుట నిమిత్తమే ఈ న్యాయ వేదిక నిర్వహించడం జరుగుతుంది. పాఠకులు గమనించగలరు.

### న్యాయ వేదిక

ప్రజామంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

తడకమళ్ళ మురళీధర్,
విశ్రాంత జిల్లా జడ్జి,9848545970



## హడావుడి లేకుండా వస్తోన్న యాక్షన్ హీరో సినిమా..!

యాక్షన్ హీరో విశాల్ తమిళ తెలుగు భాషల్లో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ మరియు మార్కెట్ ఏర్పరచున్నారు. కెరీర్ ప్రారంభం నుంచీ రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేస్తూ వస్తున్న విశాల్.. ఇప్పుడు ఐదు సినిమాలను లైన్‌లో పెట్టారు. వాటిలో "సామాన్యుడు" అనే చిత్రాన్ని రిలీజ్ కు రెడీ చేశారు. 'నాట్ ఏ కామన్ మ్యాన్' అనేది దీనికి ఉపశీర్షిక. తెలుగులో 'సామాన్యుడు' పేరుతో రాబోతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ ని.. తమిళంలో 'వీరమే వాగై సూదుం' అనే టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. నిజానికి ఈ చిత్రాన్ని ముందుగా రిపబ్లిక్ డే కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే సంక్రాంతి సీజన్‌లో పాన్ ఇండియా సినిమాలు తప్పుకోవడంతో జనవరి 14న రిలీజ్ చేయాలని అనుకున్నారు. అదే సమయంలో కరోనా నేపథ్యంలో తమిళనాడులో థియేటర్లు క్లోజ్ చేయడంతో 'సామాన్యుడు' సినిమాని మరోసారి వాయిదా వేశారు. అయితే ఇప్పుడు 50 శాతం ఆక్యుపెన్సీతో సినిమాలు ప్రదర్శించుకోడానికి అవకాశం ఉండటంతో జనవరి 26న వరల్డ్ వైడ్ విశాల్ అప్ కమింగ్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నారు. కాకపోతే ఎలాంటి హడావుడి లేకుండా 'సామాన్యుడు' సినిమా విడుదల అవుతోంది. దీనిని బట్టి అప్పటికి థియేటర్ల పరిస్థితి.. ప్రేక్షకుల మనస్థితిని పరిగణలోకి తీసుకొని సినిమాని రిలీజ్ చేయాలని విశాల్ అనుకుంటున్నారేమో అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఎందుకంటే నిన్నటి వరకు 2022 జనవరి 26 విడుదల అని పోస్టర్స్ వదిలిన చిత్ర బృందం.. ఇప్పుడు కొత్త పోస్టర్స్ లో 'త్వరలో థియేటర్లలోకి రాబోతోంది' అని పేర్కొన్నారు. 'సామాన్యుడు' సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను ఈరోజు బుధవారం సాయంత్రం రెండు భాషల్లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. కానీ రిలీజ్ తేదీని ప్రస్తావించలేదు. ట్రైలర్ తో దీనిపై క్లారిటీ ఇస్తారేమో. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన పోస్టర్స్ – టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. మరి థియేట్రికల్ ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందో చూడాలి. కాగా "సామాన్యుడు" చిత్రానికి తూ.పా. శరవణన్ దర్శకత్వం వహించారు. ఇందులో విశాల్ సరసన డింపుల్ హయాతి హీరోయిన్ గా నటించగా.. యోగిబాబు కీలక పాత్ర పోషించారు. విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై విశాల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. యువన్ శకర్ రాజా సంగీతం సమకూర్చారు. కెవిన్ రాజ్ సినిమాటోగ్రఫీ నిర్వహించగా.. ఎస్ఎస్ మూర్తి ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఎన్బీ శ్రీకాంత్ ఎడిటింగ్ వర్క్ చేశారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com